www.prajadeevena.com

ప్రజా దీవెన

సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

నల్లగొండ | సంపుటి : 11 | సంచిక : 205 | బుధవారం | 27 మే 2026 | పేజీలు : 04 వెల ₹5



మీరు ఈ విశ్వానికి కేంద్రం. మరెక్కడైనా, మరెవరితోనైనా, మరే ఇతర పరిస్థితులలోనైనా శాంతి కోసం ఎందుకు వెతుకుతున్నారు, మీరు ఎక్కడికి వెళ్ళినా, మీ మనసునే మీతో తీసుకువెళతారు మరియు ఎక్కడికి వెళ్ళినా, అవే తుఫానుల ను సృష్టిస్తారు. ఏదో ఒక ప్రదేశంలో కొంతకాలం ప్రశాంతంగా, నిశ్శబ్దం గా కనిపించవచ్చు, కానీ ఆ తర్వా త అక్కడ కూడా మళ్ళీ అదే పరిస్థి తి ఎదురవుతుంది. మీరు దానిని చూసి, గ్రహించి, లోతుగా పరిశీలిం చేంత వరకు,దీర్ఘకాలంలో ఏదీ స హాయపడదు.సంఘర్షణను సృష్టిం చడానికి వంద కారణాలు ఉండవ చ్చు, కానీ మీరు సంబంధాలను మెరుగుపరచడానికి ఒక్క కారణా న్ని కనుగొనగలిగితే, మీరు దానిని అనుసరించాలి.

- గురుదేవ్ శ్రీ శ్రీ రవి శంకర్ జీ

# పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి

**ఖజానా పద్ధతి నుంచి విముక్తి కోసం చట్ట సవరణ చేస్తాం**

- ఆదాయం బ్యాంకు ఖాతాలో వేసుకోవచ్చు
- ఖజానాలో వేసి తీసుకొనే పద్ధతి ఎత్తేయండి
- ఆ మేరకు పంచాయతీరాజ్ చట్ట సవరణ
- పంచాయతీల్లో సిబ్బందికి ఒకటినే వేతనం
- వాటిల్లో పనిచేసే 50 వేల మందికి ఊరట
- ప్రభుత్వ ఖజానా నుంచి నెలనెలా రూ.50 కోట్లు
- పెన్షనర్ల సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలి
- పోస్టాఫీసు ద్వారా చెల్లింపుల పద్ధతి నిలిపివేత
- కొత్త పెన్షన్లలో ఒంటరి మహిళకు తొలి ప్రాధాన్యం
- పంచాయతీరాజ్ సమీక్షలో రేవంత్ నిర్ణయాలు



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న 50 వేల మంది సిబ్బందికి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల్లాగే ప్రతీ నెలా ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఐఏఎస్ అధికారులకు అందినంత పక్కాగా పంచాయతీ సిబ్బందికి ఒకటో తేదీనే జీతాలు అందాలన్నారు. మంగళవారం రాత్రి ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై సమీక్ష జరిపారు. మంత్రి సీతక్క రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, ఐఏఎస్‌లు సందీప్ కుమార్ సుల్తానియా, దానకిశోర్, డి.దివ్య, మాణిక్ రాజ్ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రామ పంచాయతీల్లో సిబ్బందికి ఒకటినే జీతాలు చెల్లించడానికి వీలుగా ప్రభుత్వం వాటాగా ప్రతీ నెలా రూ.50 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు అనే తేడా లేకుండా ప్రభుత్వంలోని అన్ని శాఖల పరిధిలోని ఉద్యోగులకు ప్రతి నెలా


మిగతా 2 లో



# ఎండలు ఎక్కువవుతున్నాయి

- 13 జిల్లాల్లో 46 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు
- నల్లగొండ జిల్లాలో 46.5డిగ్రీలు
- రాష్ట్రంలో వడదెబ్బతో 32 మంది మృతి
- నేడు, రేపు.. తీవ్ర వడగాల్పులు
- 5 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్
- 3 జిల్లాల్లో ఈదురుగాలుల వర్షం

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 13 జిల్లాల్లో 46డిగ్రీలపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న మూడు రోజులూ.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఇంచుమించు ఇదే స్థాయిలో కొనసాగుతాయని పేర్కొంది. కాగా, రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో బుధ, గురు వారాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.



02

# అంతా అవినీతిమయం



03

- రాష్ట్రంలో రేవంత్ దోపిడీరాజ్యం
- శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్
- సింగరేణిలో కోట్ల రూపాయాల బొగ్గు మాయం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు సంచలన ఆరోపణలు

## సీఎం లెక్కలన్నీ తప్పుల తడక

- రేవంత్ రాజీనామా చేసి ఎన్నికలకు రా.. వారంలోగా ధాన్యం, మక్కలను కొనుగోలు చేయకుంటే భరతం పడతాం
- బీజేపీ ఎంపీలు రఘునందన్, ఈటల రాజేందర్ ధ్వజం
- బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

03





# జీవితకాలం భీమా

**ఇందిరమ్మ ఇంటింటి సర్వేతో గుర్తింపు**

- సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు
- భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం

02

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తం గా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు.

## అక్కడ.. ఆ నలుగురే

**దేశవ్యాప్తంగా 47 మంది మాత్రమే అజ్ఞాతంలో**

- తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కేవలం నలుగురే
- పోలీసులకు లొంగిన నరహరి,ధనమ్మ జంటకు చెక్కులు అందచేత
- గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి : డిజిపి సివి ఆనంద్



## కర్ణాటకలో కాంగ్రెస్ మార్క్

డీకేకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం

సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?



బండి భగీరథ్‌కు 3 రోజుల

## పోలీసు కస్టడీ

- అనుమతిస్తూ మేడ్చల్ జిల్లా కోర్టు ఆదేశాలు
- డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో నేడు విచారణ

02

# పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి



మొదటి పేజీ తరువాయి

ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. పంచాయతీ సిబ్బందికి జీతం ఒక్కరోజు ఆలస్యమైనా ఊరుకొనేది లేదన్నారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీల సొంత ఆదాయాన్ని ప్రభుత్వ ట్రెజరీల్లో జమ చేయాల్సిన అవసరం లేకుండా పంచాయతీల బ్యాంకు ఖాతాల్లోనే వేసుకొనేందుకు అనుమతించాలని అధికారులు చేసిన సూచనను ఆమోదించారు. గ్రామ పంచాయతీల స్వతంత్రతను నిర్వీర్యం చేస్తూ గత ప్రభుత్వం ట్రెజరీ నిబంధనను తీసుకొచ్చిందని అభిప్రాయపడ్డారు. దీన్ని మార్చడం కోసం తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 70(3)ను సవరించాలని నిర్ణయించారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ముఖ్యమంత్రి మరో కీలకమైన ఆదేశాన్ని జారీ చేశారు. ప్రస్తుతం పెన్షన్లు పోస్టల్ శాఖ ద్వారా అందజేస్తున్నారు. దాన్ని మార్చాలని, ఇక నుంచి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సీఎం ఆదేశించారు. అదే సమయంలో అర్హులైన వారికే పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఓటర్ ఐడీ, ఆధార్, ఎస్ఈఈఈపీసీ డేటా ఆధారంగా పెన్షన్లను క్రమబద్ధం చేయాలన్నారు. కొత్తగా మంజూరు చేసే పెన్షన్లలో ఒంటరి మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# ఎండలు ఎక్కువవుతున్నాయి

**13 జిల్లాల్లో 46 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు**

**నల్లగొండ జిల్లాలో 46.5డిగ్రీలు**

**రాష్ట్రంలో వడదెబ్బతో 32 మంది మృతి**

**నేడు, రేపు.. తీవ్ర వడగాల్పులు**

**5 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్**

**3 జిల్లాల్లో ఈదురుగాలుల వర్షం**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 13 జిల్లాల్లో 46డిగ్రీలపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రానున్న మూడు రోజులూ.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఇంచుమించు ఇదే స్థాయిలో కొనసాగుతాయని పేర్కొంది. కాగా, రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో బుధ, గురు వారాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వడగాడ్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని పేర్కొంటూ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ ఇచ్చింది. నల్లగొండ జిల్లాలోని వేములపల్లిలో అత్యధికంగా 46.5డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి, నిజామాబాద్ జిల్లాలోని మచ్చర్ల, జగిత్యాల జిల్లా రాఘవపేటలో 46.4, కోరుట్లలో46.3, పెద్దపల్లి జిల్లా ఆకెనపల్లిలో 46.3, మంచిర్యాల జిల్లా తాండూరులో 46.1, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడలో 45.6, తాంసిలో 45.5డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

### ఈదురు గాలులకుకూలిన చెట్లు

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. మంచిర్యాల జిల్లాలోని పలు మండలాల్లో వర్షం కురవగా, ఈదురుగాలుల ధాటికి రోడ్లపై చెట్లు కూలాయి. విద్యుత్ తీగలు తెగిపోయి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. వరి కల్లాల్లో ఉన్న ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌లోని పలు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. పెద్దపల్లి జిల్లా రామగిరిలో ఈదురుగాలుల ధాటికి తెనుగుపల్లిలో కనకయ్య ఇంటి ఎదుట ఉన్న రేకులు ఎగిరిపోయి సమీపంలోని ఇళ్లపై పడ్డాయి. భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంలో అరగంట పాటు వర్షం కురిసింది. విద్యుత్ వైర్లు తెగిపడి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. నల్లగొండ జిల్లా చీకటిమామిడిలో ఈదురుగాలులకు చెట్లు విరిగాయి. భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, భూపాలపల్లి, రేగొండ మండలాల్లో అకాల వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. జడల్‌పేట, నైన్‌పాక, తిరుమలపూర్, చిట్యాల తదితర గ్రామాల్లో మక్కలు, వరి ధాన్యం తడిసిపోయింది. చిట్యాల- చల్లగరిగ ప్రధాన రహదారిపై చెట్లునేల కూలడంతో రాకపోకలు నిలిచిపోయాయి. భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు, వజినపల్లి, నేరేడుపల్లిలలో వర్షం ప్రజలను అతలాకుతలం చేసింది. కల్లాల్లో ఉన్న ధాన్యం, మిర్చి తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందారు. రేగొండ మండలంలోని లింగాలలో తిప్పారపు రాజు(34) పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక, మనోహరాబాద్‌లో భారీ వర్షం కురవగా, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.

### ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 12 మంది మృతి

రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఒక్క రోజే వడదెబ్బకు గురై 32 మంది మృతి చెందారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 12 మంది, కొత్తగూడెం జిల్లాలో ఐదుగురు వడదెబ్బకు గురై మరణించారు. ములుగు జిల్లాలో నలుగురు, జనగామ జిల్లాలో ఒకరు, మహబూబాబాద్ జిల్లాలో ఇద్దరు, పెద్దపల్లి జిల్లాలో ఇద్దరు, కరీంనగర్ జిల్లాలో ఇద్దరు, మంచిర్యాల జిల్లాలో ఒకరు, సూర్యాపేట జిల్లాలో ఒకరు, ఆసిఫాబాద్ జిల్లాలో ఒకరు, నారాయణపేట జిల్లాలో ఒకరు వడదెబ్బ తగిలి మృతి చెందారు.

# రైతులు పంటవ్యర్థాలను తగులబెట్టవద్దు

**యుద్ధ ప్రభావంతోనూ సరఫరాలో అంతరాయం**

**రైతులు పంట వ్యర్థాలను తగులబెట్టవద్దు**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**



**ప్రజా దీవెన, హైదరాబాద్ ::** యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు ఆరోపించారు. యుద్ధ ప్రభావంతో యూరియా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్‌కు ముందే కేంద్రాన్ని పలుమార్లు కోరినా సరఫరా సమస్య కొనసాగుతోందన్నారు. యూరియా సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని చెప్పారు. ఇకపోతే రైతులు పంట వ్యర్థాలను కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారు. పంట వ్యర్థాలను తగలబెట్టడం రైతుల భవిష్యత్తుకే ప్రమాదమని ఆయన హెచ్చరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూసారం పూర్తిగా దెబ్బతింటుందని, నేలలోని పోషకాలు తగ్గిపోవడంతో యూరియా, పురుగుమందుల ప్రభావం కూడా తగ్గిపోతుందని మంత్రి తెలిపారు. అందువల్ల పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని రైతులకు సూచించారు. రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందజేస్తామని మంత్రి వెల్లడించారు. అయినప్పటికీ పంట అవశేషాలను కాల్చితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. శాటిలైట్ సాంకేతికత ద్వారా పంట అవశేషాల దహనాన్ని గుర్తిస్తున్నామని తెలిపారు. రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంపై బీజేపీ చేస్తున్న విమర్శలు అన్యాయమని మంత్రి వ్యాఖ్యానించారు. ఎల్‌నినో ప్రభావంతో సాధారణంగా పడే వర్షాలు తగ్గే అవకాశం ఉందని మంత్రి హెచ్చరించారు. అందువల్ల రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ రైతులకు భరోసా ఇచ్చే పంటగా మారుతోందని మంత్రి తెలిపారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులు స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# అక్కడ.. ఆ నలుగురే

**తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కేవలం నలుగురే**

**పోలీసులకు లొంగిన నరహరి,ధనమ్మ జంటకు చెక్కులు అందచేత**

**గణపతి తదితరులు కూడా వెంటనే లొంగిపోవాలి**

**డిజిపి సివి ఆనంద్ పిలుపు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మావోయిస్టు పార్టీలో నాలుగున్నర దశాబ్దాల పాటు పసునూరి నరహరి అలియాస్ సంతోష్ పని చేశారని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మీడియా ఎదుట నరహరితోపాటు ఆయన భార్య ధనమ్మను తెలంగాణ పోలీసులు ప్రవేశపెట్టారు. మే 12వ తేదీన పోలీసుల ఎదుట నరహరి, ఆయన భార్య లొంగిపోయారు. వారిని ఈ రోజు మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. లొంగిపోయిన వారిద్దరికి రూ. 25 లక్షలు, రూ.20 లక్షలు చొప్పున డీజీపీ చెక్కులు అందజేశారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 47 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నట్లు గుర్తించామన్నారు. అందులో తెలంగాణకి చెందిన వారు ముగ్గురు, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఒకరు, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు 15, జార్ఖండ్ 13, ఒడిశాకు చెందిన 15 మంది ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని వివరించారు. 2024 నుండి ఇప్పటి వరకు 822 మంది మావోయిస్టులు లొంగిపోయారని పేర్కొన్నారు. మొత్తం 334 ఆయుధాలతో వీరంతా తెలంగాణా పోలీసులు ఎదుట లొంగిపోయారని చెప్పారు. ఇక తెలంగాణా పోలీసులు ముందు లొంగిపోయిన ఒడిశాకి చెందిన మావోయిస్టులను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని పేర్కొన్నారు. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టులను త్వరలో వారి ప్రాంతాలకు వెళ్లి స్వయంగా కలుస్తానని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. తెలంగాణాకు చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు ముప్పాళ్ల లక్షణరావు అలియాస్ గణపతితోపాటు జాడే రత్న బాయి అలియాస్ సుజాత, వార్త శేఖర్ అలియాస్ మంగు లొంగిపోవాలని ఈ సందర్భంగా వారికి డీజీపీ సీవీ ఆనంద్ విజ్ఞప్తి చేశారు. మీరు లొంగిపోతే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని బెనిఫిట్స్‌తోపాటు సదుపాయాలు కల్పిస్తామని అజ్ఞాతంతో ఉన్న మావోయిస్టులకు డీజీపీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. 2026, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అలాగే పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేశారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలు నిరంతరాయంగా చేపట్టిన కూంబింగ్ కారణంగా భారీ సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. ఇక ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రకటించిన రివార్డులు అందజేశారు. దీంతో దేశంలో దాదాపుగా మావోయిస్టు పార్టీ ప్రాబల్యం దాదాపుగా తగ్గిపోయింది.

# సీఎం లెక్కలన్నీ తప్పుల తడక



**రేవంత్ రాజీనామా చేసి ఎన్నికలకు రా.. వారంలోగా ధాన్యం, మక్కలను కొనుగోలు చేయకుంటే భరతం పడతాం**

**బీజేపీ ఎంపీలు రఘునందన్, ఈటల రాజేందర్ ధ్వజం**

**ధాన్యం సేకరణలో సీఎంవి తప్పుడు లెక్కలు**

**బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**యాదాద్రి :** రైతులకు మాయమాటలు చెప్పి అందలమెక్కిన కాంగ్రెస్ ప్రభు త్వం అనతికాలంలోనే అట్టర్ ఫ్లాప్ అయ్యిందని బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల క్రాస్ రోడ్ వద్ద నిర్వహించిన 'రైతుల అరిగోస - బీజేపీ భరోసా' కార్యక్రమంలో వారు పాల్గొని రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. వారం లోపే రైతులు పండించిన వరి ధాన్యం, మక్కజొన్నలను కొలుగోలు చేయకుంటే సీఎం భరతం పడుతామని హెచ్చరించారు. రైతులు అధైర్యపడొద్దని వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వమూ కొనసాగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే పతనమవుతుందన్నారు. అనంతరం ఎంపీ రఘునందర్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి రైతుల పంటలు కొనుగోలు చేశామని బూటకపు మాటలు మాట్లాడుతున్నారని, ధైర్యముంటే ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి రైతులను మోసం చేయడంతోనే అడ్రస్ లేకుండా పోయిందని, రైతు ల గోస తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కూలిపోతుందని అన్నారు. రైతులు పడుతున్న కష్టాన్ని చూసిన ఆర్టీసీ డ్రైవర్ 'ప్రభు త్వం ధాన్యం, మక్కలు కొనుగోలు చేయాలన్నందుకు సస్పెండ్ చేస్తావా?నీకు దమ్ముం టే మేము ఎంపీలం, ఎమ్మెల్యేలం, ఎమ్మెల్సీలం వచ్చాం సస్పెండ్ చేయి.. బిడ్డా మా తడాఖా చూపిస్తాం' అని సీఎంను ఉద్దేశించి అన్నారు. ధాన్యం సేకరణ 80 శాతం వరకు పూర్తయిందని తప్పుడు లెక్క లు చెబుతూ రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తున్నారని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. 'నేను చూపే కొనుగోలు కేంద్రానికి వచ్చే ధైర్యం సీఎంకు ఉందా? వస్తే మీ అబద్ధపు మాటలను నిరూపిస్తాం. నెల రోజులుగా ధాన్యం రాశులతో రైతులు పడుతున్న కష్టాలు కళ్లకు కట్టినట్టు చూపిస్తాం' అని అన్నారు. మంగళవారం మహేశ్వర్‌రెడ్డి యాదాద్రి జిల్లా భువనగిరి, ఆలేరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు జనగామ వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించారు.

### బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్క యశస్వి

బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్క యశస్వి నియమితులయ్యారు. మొత్తం 33 మందితో బీజేవైఎం నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఆరుగురు ఉపాధ్యక్షులు, ఇద్దరు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు కార్యదర్శులు కూడా ఈ కమిటీలో ఉన్నారు.

# జీవితకాలం భీమా

**సర్వే పూర్తయిన ఇళ్లకు ప్రత్యేక లోగో స్టిక్కర్లు**

**భట్టి విక్రమార్క అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడంతో, దాని ముగింపు వేడుకలను పురస్కరించుకుని జూన్ 2 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తం గా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను అత్యంత ఘనంగా నిర్వహించాలని కెబినెట్ సబ్ కమిటి అధికారులను ఆదేశించింది. మంగళవారం సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటి సమావేశం జరిగింది. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొన్నారు. గ్రామ సభ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో ఇప్పటివరకు నిర్వహించిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల ప్రగతిని సమీక్షించిన కేబినెట్ సబ్ కమిటి రాబోయే రోజుల్లో ప్రజా భాగస్వామ్యంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగంగా జూన్ 2 నుండి 12 వరకు నిర్వాహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా 'పర్యావరణ వారోత్సవం', రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, మహిళా-శిశు రక్షణ, గృహ నిర్మాణం, పర్యాటక ప్రోత్సాహం, పట్టణాభివృద్ధి, పునర్వినియోగ శక్తి (గ్రీన్ ఎనర్జీ) ప్రాజెక్టుల అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను నిర్వహించాలని నిర్దేశర చేశారు. ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా, అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని మంత్రులు స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం అమలుపై కేబినెట్ సబ్ కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం వర్తింపజేయాల న్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రులు పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా సమగ్ర గృహ స్థాయి డేటా సేకరణ జరపాలి. ఒకవేళ ఎవరైనా మిగిలిపోతే వారి కోసం ప్రత్యేక శిబిరాలు (స్పెషల్ క్యాంపులు) ఏర్పాటు చేయాలి. పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ బీమా పథకానికి ఒక విశిష్టమైన 'లోగో'ను రూపకల్పన చేయనున్నారు. సర్వే పూర్తయిన ప్రతి ఇంటికి ఈ లోగోతో కూడిన స్టిక్కర్లను అతికించనున్నారు. మేరకు అన్ని శాఖలు తమ సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణ రావు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిజిపి సి.వి ఆనంద్, స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, వికాస్ రాజు, నవీన్ మిత్తల్, వాణి ప్రసాద్, దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రటరీలు సందీప్ కుమార్ సుల్తానీయా, గౌరవ్ ఉప్పల్, తదితర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



# అంతా అవినీతిమయం

**అడ్డంగా దోచుకుంటున్న కాంగ్రెస్**

**శంషాబాద్‌లో 180 ఎకరాలు హాంఫట్**

**సింగరేణిలో కోట్ల రూపాయాల బొగ్గు మాయం**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు సంచలన ఆరోపణలు**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** తెలంగాణలో అవినీతి రాజ్యం నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. భూములు ఆక్రమణలు, రెవెన్యూలో వేలకోట్ల స్కామ్‌లు, సింగరేణిలో బొగ్గు స్మకమా÷-÷-లు జరుగుతున్నాయని అన్నారు. అడ్డంగా దోచుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆయన విరుచుకు పడ్డారు. శంషాబాద్ సమీపంలోని 180 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు విమర్శించారు. ఈ స్కాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్నిహితుడి పాత్ర ఉందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరపాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రైవేట్ వ్యక్తికి సదరు భూమి అప్ప జెప్పి.. తప్పు చేసిన ఎమ్మార్వోను బదిలీతో సరిపెట్టారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి తహసీల్దారును వెంటనే డిస్మిస్ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ స్కాం వెనుక సీసీఎల్ఏ ఉన్నాడా? కలెక్టర్ ఉన్నాడా? అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. ఈ భూమి ప్రభుత్వానిదని ఆర్డీవో చెబుతున్నారని చెప్పారు. పై అధికారి చెప్పినా వినకుండా.. ఎమ్మార్వో మాత్రం ఇది ప్రైవేట్ భూమి అంటున్నారని హరీష్ రావు వివరించారు. ముఖ్యమంత్రికి సన్నిహితుల నుంచి ఒత్తిడి ఉన్నందునే తహసీల్దారును బదిలీ చేసి కాపాడుతున్నారని ఆరోపించారు. సీఎం సన్నిహితుల ఒత్తిడితోనే.. ఎమ్మార్వోపై చర్యలు తీసుకోకుండా ఏసీబీ అధికారులు వెనక్కి వచ్చారని ఆరోపించారు. సింగరేణిలో రూ.16 వందల కోట్ల విలువైన బొగ్గు మాయమైందని ఆందోళన వ్యక్తం చేశారు. టన్నుల బొగ్గు ఎక్కడో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించాలని డిమాండ్ చేశారు. బొగ్గు ఉందో? లేదో? పరిశీలన కోసం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు స్పష్టం చేశారు. 'కాంగ్రెస్ హఠావో - సింగరేణి బచావో'.. బొగ్గు గని కార్మికుల నినాదం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి స్కాంలకు గనిలా మారిందని అభివర్ణించారు. నైనీ బ్లాక్ బొగ్గు గనుల టెండర్.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని బయట పెట్టిందన్నారు. త్వరలో సింగరేణిపై కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు మరిన్ని బయటపెడతానని హరీష్‌రావు స్పష్టం చేశారు. అలాగే రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఆర్టీసీ డ్రైవర్ అశోక్‌పై వేసిన సస్పెన్షన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ శాఖలో వేల కోట్ల రూపాయిల అవినీతి జరుగుతోందంటూ ఈ సందర్భంగా హరీష్ రావు తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీసు కస్టడీ

**అనుమతిస్తూ మేడ్చల్ జిల్లా కోర్టు ఆదేశాలు**

**డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో నేడు విచారణ**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌ను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ మేడ్చల్ జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు డీసీపీ రితిరాజ్ పర్యవేక్షణలో భగీరథ్‌ను బుధవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తిచాడన్న ఆరోపణలతో బండి బగీరథ్‌పై ఈ నెల 8న పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. కేసు విచారణాధికారి కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ఆదేశాలతో 5 బృందాలుగా రంగంలోకి దిగిన పోలీసులు.. ఈనెల 16న భగీరథ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, నిందితుడిని పూర్తిస్థాయిలో విచారించి మరిన్ని ఆధారాలు సేకరించేందుకు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని పేట్‌బషీరాబాద్ పోలీసులు న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు.. ఈ ఆరోపణలు నిజం కాదని, కుట్రపూరితంగా ఇరికించారని, ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని భగీరథ్ తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై మంగళవారం వాదనలు విన్న మేడ్చల్ మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి తిరుపతి.. పోలీసుల వాదనతో ఏకీభవించారు. బండి భగీరథ్‌ను మూడు రోజులు పోలీస్ కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో చర్లపల్లి జైల్లో రిమాండ్‌లో ఉన్న భగీరథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు బుధవారం కస్టడీలోకి తీసుకోనున్నట్లు తెలిసింది. కాగా, నిందితుడిని పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తారా? లేక విచారణ పర్యవేక్షణ అధికారి డీసీపీ రితిరాజ్ కార్యాలయంలో విచారిస్తారా? అనేది తెలియాల్సి ఉంది.

## ఎసిబి వలలో మహిళా తహసిల్దార్

**2లక్షలు లంచం తీసుకుంటుండగా పట్టివేత**

**మేడ్చల్,మే26 :** రాష్ట్రంలో మరో అవినీతి అధికారిణి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. సోమవారం ఇద్దరు, మంగళవారం మరో ఇద్దరు అధికారులకు చిక్కడంతో ఉద్యోగుల్లో ఆందోళన మొదలైంది. మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలానికి చెందిన తహసీల్దార్ టి.సుచరిత రెండు లక్షల రూపాయలు తీసుకుంటూ ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ కేసులో ఆమె డ్రైవర్ వి నాగేష్‌ను కూడా అరెస్టు చేశారు. 30 ఎకరాల వ్యవసాయ భూమిలో నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తును ఆమోదించాలని తహసీల్దార్‌ను కోరగా అందుకు రూ.30లక్షలు డిమాండ్ చేశారు. దీంతో ఫిర్యాదుదారుడు ఏసీబీని ఆశ్రయించగా మంగళవారం మధ్యాహ్నం కార్యాలయంలో తహసీల్దార్ ప్రైవేట్ డ్రైవర్ నాగేష్‌కు రూ.2లక్షలు అందజేశాడు. డ్రైవర్ ఆ డబ్బును తహసీల్దార్ సుచరితకు ఇస్తుండగానే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి లంచం డబ్బును పట్టుకున్నారు. ఆమెతో పాటు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

# గవర్నర్‌ను కలిసిన టీఆర్ఎస్ అధినేత కవిత

**వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని వినతి**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కోరినట్లు తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత తెలిపారు. లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. వెలుగుమట్లతో పాటు వికారాబాద్ జిల్లా కడ్లాపూర్, ట్రిపుల్ ఆర్ బాధితులతో కలిసి గవర్నర్‌ను కలిశామని చెప్పారు. వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరామన్నారు. కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు జారీ చేసిన భూసేకరణ నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్పు తదితర సమస్యలపై బాధితులతో కలిసి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. న్యాయం జరగకపోతే మళ్లీ పోరాట బాట పడతామని కవిత చెప్పారు.

# మహిళల భద్రత, గౌరవానికి ప్రాధాన్యం

**సంపద సృష్టించే శక్తిగా మహిళలకు ప్రోత్సాహం**

**సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించిన సీతక్క**



**ప్రజా దీవెన, హైదరాబాద్ :** మహిళల భద్రత, వారి గౌరవానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెప్పారు. మహిళల ఉన్నతే తెలంగాణ ప్రగతి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణ పరిమితి పెంచుతున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళలను సంపద సృష్టించే శక్తిగా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు. మహిళల ఆదాయం పెరిగితే కుటుంబం బలపడుతుందని పేర్కొన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లో సఖి నివాస్ వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. జూన్ 5వ తేదీన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సులు అందజేస్తారని తెలిపారు. మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మధిరలో ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వర్కింగ్ ఉమెన్స్ భద్రత తమ ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. గ్రామీణ మహిళలకు హైదరాబాద్‌లో సురక్షిత వసతి కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. సఖి నివాస్‌లో 150 మంది మహిళలకు వసతి సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు. చిన్నపిల్లలతో వచ్చే తల్లులకు ప్రత్యేక సదుపాయాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారని గుర్తు చేశారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు.

## రాష్ట్రానిది మధ్యవర్తిపాత్ర మాత్రమే

**కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు**

**కరీంనగర్,మే26 :** రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిధులు కేంద్ర ప్రభుత్వానివా, రాష్ట్ర ప్రభుత్వానివా అన్న విషయంపై సమాధానం చెప్పాలన్నారు. ధాన్యం రవాణా ఖర్చులను కూడా పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోందని బండి సంజయ్ పేర్కొన్నారు. ఈ పక్రియలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తిగా మాత్రమే వ్యవహరిస్తోందన్నారు. అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ఇకనైనా బేషజాలకు పోకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల వడ్లకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమే లక్ష్యంగా 'రైతు గోస - బీజేపీ భరోసా' పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.



# కర్నాటకంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి

**డీకేకు పగ్గాలు అప్పగించేందుకు రంగం సిద్ధం**

**సిద్ధరామయ్యను రాజ్యసభకు పంపే యత్నం?**



**న్యూఢిల్లీ :** కర్ణాటకలో నాయకత్వ పోరుకు తెరపడనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వర్గాల సమాచారం. సిఎం మార్పు లేదని బయటకు చెబుతున్నా, డికె శివకుమార్‌కు పగ్గాలు అందించేందుకు కాంగ్రెస్ రంగం సిద్దం చేసినట్లు తెలుస్తోంది. సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల మూడేళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మరోసారి నాయకత్వ సమస్య తెరపైకి వచ్చింది. పార్టీ అధిష్టానం సిద్ధరామయ్య, డీకేలను న్యూఢిల్లీకి పిలవడంతో ఎట్టకేలకు సమస్య కొలిక్కి వచ్చినట్టు చెబుతున్నారు. ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు అధిష్టానం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాజ్యసభ సీటును ఆఫర్ చేసి కేంద్రంలో కీలక పాత్ర పోషించాల్సిందిగా కోరిందని తెలుస్తోంది. తగిన సమయం తీసుకుని నిర్ణయం చెప్పాల్సిందిగా ఆయనకు సూచించినట్టు చెబుతున్నారు. దీంతో సిద్ధరామయ్య రెండు, మూడు రోజుల్లో రాజీనామా చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. కర్ణాటక నుంచి రాజ్యసభ, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే ఢిల్లీ సమావేశంలో చర్చించినట్టు కాంగ్రెస్ అధిష్టానం చెబుతున్నప్పటికీ ఈ సమావేశంలో రాష్ట్రంలో నాయకత్వ మార్పిడిపై ప్రధానంగా చర్చ జరిగినట్టు చెబుతున్నారు. డీకే శివకుమార్‌కు అధికారాన్ని (సీఎం) బదిలీ చేసేందుకు అధిష్టానం ఏకగ్రీవంగా మద్దతు పలికిందని పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు 6 గంటల సేపు జరిగిన ఈ సమావేశంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, రణ్‌దీప్ సూర్జేవాలా పాల్గొన్నారు. కర్ణాటకలో జరిగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించింది. సీఎం పదవిని సిద్ధరామయ్య చేపట్టారు. అయితే డీకే శివకుమార్‌తో రెండున్నరేళ్ల చొప్పున పదవీకాలం పంచుకునేందుకు అప్పట్లో నిర్ణయం జరగిందని ఆయన వర్గం చెబుతోంది. ఈ వాదనను సిద్ధరామయ్య తోసిపుచ్చారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని, అయితే అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని తరచు చెబుతున్నారు.

## కర్నాటకలో అధికార మార్పిడిపై చర్చించలేదు

**కర్నాటకంపై కాంగ్రెస్ పెద్దల సమావేశంపై కెసి వేణుగోపాల్ వివరణ**

**న్యూఢిల్లీ :** కర్ణాటకలో అధికార మార్పిడికి సంబంధించిన అంశంపై కాంగ్రెస్ సమావేశంలో ఎలాంటి చర్చా జరగలేదని కేసీ వేణుగోపాల్ అన్నారు. త్వరలో జరుగనున్న కర్ణాటక రాజ్యసభ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలపైనే సమావేశంలో చర్చ జరిగినట్టు చెప్పారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో కాంగ్రెస్ అధిష్టానం మంగళవారంనాడు జరిపిన ఉన్నత స్థాయి సమావేశం ముగిసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, కర్ణాటక ఇన్‌చార్జి రణ్‌దీప్ సూర్జేవాలా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనతరం కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ, 'కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాల్లో ఎలాంటి వాస్తవం లేదు. ఈ సమావేశంలో కేవలం ఎన్నికలకు సంబంధించిన అంశాలే చర్చించాం. కర్ణాటక నుంచి రాజ్యసభ ఎన్నికలు, కౌన్సిల్ ఎన్నికల్లో అనుసరిం చాల్సిన వ్యూహాలను చర్చించాం' అని చెప్పారు. చర్చలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, కర్ణాటక ఇన్‌చార్జి, తాను పాల్గొన్నట్టు తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పాటు కర్ణాటక నుంచి కూడా రాజ్యసభ సీట్ల ఎన్నికలను ప్రకటించారని, దానిపైనే ఈరోజు చర్చించామని, తక్కినవన్నీ ఊహాగానాలేనని వివరించారు. కాంగ్రెస్ 2023లో కర్ణాటకలో అధికారం చేపట్టినప్పటి నుంచి శివకుమార్‌కు పదోన్నతిపై పలుమార్లు ఆయన వర్గం నేతలు డిమాండ్ చేస్తూ వచ్చారు. అధికారం పంపకాలపై ముఖ్యమంత్రి ఎన్నికకు ముందే ఒక అవగాహన ఉందని నేతలు చెబుతున్నారు. అయితే సిద్ధరామయ్య ఆ వాదనలను తోసిపుచ్చారు. ఐదేళ్లూ తాను అధికారంలో ఉంటానని, అయితే పార్టీ నిర్ణయానికి తాను, శివకుమార్ కట్టుబడి ఉంటామని పలుమార్లు చెప్పారు. ఈ నేపథ్యంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లను ఢిల్లీకి రమ్మని పార్టీ అగ్రనాయకత్వం పిలవడంతో నాయకత్వ మార్పిడి అంశం మరోసారి ప్రచారంలోకి వచ్చింది.

## అర్హులంతా ఓటరు జాబితాలో ఉండాల్సిందే

**అనర్హుల పేర్లను మాత్రమే తొలగించాలి..**

**సర్ ప్రక్రియపై ఎన్నికల అధికారి ఆదేశాలు**

**ప్రజా దీవెన, హైదరాబాద్ : :** భారత ఎన్నికల సంఘం రాష్ట్రంలో త్వరలో చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో భాగంగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అలాగే అనర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఐఎఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బిఆర్‌కెఆర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఎఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఎఎస్, ఉప ప్రధాన ఎన్నికల అధికారి (ఎఫ్ఏసీ) జి.ఎస్. చారిలతో కలిసి ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిహెచ్‌ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్, ఐఎఎస్, మేడ్చల్?మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం. మను చౌదరి, ఐఎఎస్, సంబంధిత ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు. మ్యాపింగ్ పక్రియ లో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారికి తగిన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే పనివిధానంపై నిరంతరం సమీక్షిస్తూ, మ్యాపింగ్ పక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే అపార్టుమెంట్స్ సముదాయాలు, గేటెడ్ కమ్యూనిటీలపై ప్రత్యేక దృష్టి సారించి సర్ పక్రియ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో, ముఖ్యంగా మురికివాడలలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. పక్రియను మరింత సరళీతరం చేయడానికి ఎన్యూమరేషన్ ఫారాలు ఆంగ్లం, తెలుగు భాషాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే ఓటర్ల మ్యాపింగ్ పక్రియ సక్రమంగా జరిగేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పక్రియ నిర్వహణలో పాలుపంచుకుంటున్న క్షేత్రస్థాయి సిబ్బందిని ప్రోత్సహించేందుకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అవార్డు అందజేయనున్నట్లు ప్రధాన ఎన్నికల అధికారి ప్రకటించారు.

## మజ్లిస్ ఒత్తిడితోనే జిహెచ్‌ఎంసి విభజన

**నగరంలో మంచినీటి సమస్యను పట్టించుకోని ప్రభుత్వం**

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపణ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** కేసీఆర్ హయాంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేశారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా హైదరాబాద్‌లోని పేద ప్రజలకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. మజ్లిస్ ఒత్తిడితో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు ముక్కలు చేశారని రామచందర్‌రావు దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో డివిజన్ల ఏర్పాటుపై ఇప్పటికీ అధికారులకు ఒక క్లారిటీ లేదని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లపేరుతో ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ మోసం చేస్తోందని మతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. మంగళవారం కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నీటి సరఫరా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మండిపడ్డారు. ప్రజాసమస్యలను కాంగ్రెస్ నేతలు పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్‌కు మజ్లిస్ ముఖ్యం కానీ, హైదరాబాద్ ప్రజలు ముఖ్యం కాదని చెప్పుకొచ్చారు. భాగ్యనగరంలో కాలుష్య నియంత్రణలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రియల్ ఎస్టేట్ పేరుతో జేబులు నింపుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని అన్నారు. భాగ్యనగరంలో చిన్న వాన పడితే.. నగరం మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని విశ్వనగరంగా బీజేపీ మాత్రమే మార్చగలదని వ్యాఖ్యానించారు. రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. తెలంగాణలో అవినీతి రహితమైన పరిపాలనను బీజేపీ మాత్రమే అందిస్తుందని రామచందర్‌రావు పేర్కొన్నారు.

## ఎబోలాపై ఆందోళన అవసరం లేదు

**అన్ని ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాం : మంత్రి దామోదర రాజనర్సింహ**

**ప్రజా దీవెన, హైదరాబాద్ :** ఎబోలా వైరస్‌పై తెలంగాణ ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎబోలా కేసులు లేవన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ఎబోలా లక్షణాలు ఉన్న వారిని గుర్తించలేదని పేర్కొన్నారు. ఎబోలాపై రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కట్టుదిట్టమైన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని వివరించారు. ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. డీఆర్సీ, ఉగాండా, దక్షిణ సూడాన్ నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్కానింగ్ చేస్తున్నామన్నారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రత్యేక వైద్య బృందాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గాంధీ ఆస్పత్రిలో 10 పడకల ఐసోలేషన్ వార్డు ఇప్పటికే సిద్ధంగా ఉంచామన్నారు. డాక్టర్ సునీల్ కుమార్ నోడల్ అధికారిగా నియామించినట్లు చెప్పారు. అనుమానితుల సాంపుల్స్‌ను మహారాష్ట్ర పుణెలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపామన్నారు. ÷దేశాల నుంచి 58 మంది ప్రయాణికులు హైదరాబాద్‌కు చేరుకున్నారన్నారు. వారిలో ఎవరికీ ఎబోలా లక్షణాలు లేవని తెలిపారు. 58 మందిని 21 రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో అధికారులు ఉంచారని గుర్తు చేశారు. 108 అంబులెన్స్‌లను 24 గంటలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. అన్ని ప్రభుత్వాసుపత్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులకు సూచించారు. న్ఫెక్షన్ కంట్రోల్ ప్రోటోకాల్స్ కచ్చితంగా అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని అధికారులను ఈ సందర్భంగా మంత్రి హెచ్చరించారు. ప్రజారోగ్య రక్షణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు.

## మంత్రి జూపల్లి ఆదేశాలతో అన్‌లోడింగ్ సమస్య

**మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి**

**నాగర్ కర్నూల్,మే 26 :** మంత్రి జూపల్లి ఆదేశాలకు భయపడి అధికారులు నాగర్ కర్నూల్ రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తాడూర్ మండలం పరిధిలోని ఇంద్రకల్ గ్రామ శివారులోని మణికంఠ కాటన్ మిల్లు గోదాం దగ్గర మొక్కజొన్న, ధాన్యం బస్తాల లోడింగ్, అన్ లోడింగ్,పరిస్థితిని ఆయన తనిఖీ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న అన్‌లోడింగ్ సమస్యను తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నేరుగా గోదాంకు వెళ్లి రైతుల ధాన్యాన్ని అన్‌లోడింగ్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించిన మొక్కజొన్న ధాన్యం అన్‌లోడ్ చేయకుండా కేవలం మంత్రి జూపల్లి ఆదేశాలతో కొల్లాపూర్‌కు చెందిన దళారుల ధాన్యాన్ని అన్‌లోడ్ చేస్తున్నా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కొల్లాపూర్‌కు చెందిన 30 లారీల ధాన్యం అన్‌లోడ్ చేశారని ఆరోపించారు. ప్రభుత్వం దళారుల వ్యవస్థకు మద్దతిస్తుందని తెలిపారు. రైతుల పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల వివక్షత చూపితే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## చొరబాటుదారులూ.. పారిపోండి

**వెళ్లగొట్టక ముందే పారిపోతే మంచిది..జైల్లో పెట్టి తిండి పెట్టేది లేదు**

**బంగ్లాదేశ్ వలసదారులకు సీఎం సువేందు హెచ్చరిక**

**సరిహద్దుల వద్దకు చేరుకుంటున్న అక్రమవసలదారులు**



**కోల్‌కతా :** పశ్చిమబెంగాల్‌లో ఉంటున్న బంగ్లాదేశ్ అక్రమవలసదారులపై చర్యలను సువేందు అధికారి ప్రభుత్వం ముమ్మరం చేసింది. అక్రమవలసదారులను వారి స్వదేశానికి పంపేందుకు చర్యలు తీసుకుంటోంది. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగానే బెంగాల్‌లోని అక్రమవలసదారుల పై సువేందు ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. బంగ్లాదేశీయులను వారి స్వదేశానికి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో సీఎం బెంగాల్ సీఎం సువేందు అధికారి చొరబాటుదారులకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బెంగాల్ నుంచి వెళ్లగొట్టకముందే పారిపోవాలని సూచించారు. బంగ్లా ప్రజలు స్వచ్ఛందంగా వెళ్లకపోతే.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతమున్న విదేశీయుల చట్టానికి లోబడే తాము ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. 'ప్రభుత్వం చర్యలు తీసుకోకముందే పారిపోండి' అంటూ ముఖ్యమంత్రి తాజాగా హెచ్చరించారు. బంగ్లాదేశ్ అక్రమ వలసదారుల అంశంపై మాట్లాడుతూ, కొత్త చట్టంతో కాకుండా ప్రస్తుతం ఉన్న విదేశీయుల చట్టం కిందే ఈ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణం అక్రమవలసదారులు ఈ ప్రదేశాన్ని వదిలివెళ్లాల్సిందేనని అన్నారు. తమ పౌరులను వెనక్కి తీసుకునే బాధ్యత బంగ్లాదేశ్ ప్రభుత్వంపైనే ఉందన్నారు. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించ డానికి సిద్ధంగా ఉన్నట్టు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని తెలిపారు. బంగ్లా అక్రమ చొరబాటుదారులను జైళ్లకు పంపవద్దని తాను పోలీసులకు ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. 'వారికి మనమెందుకు ఆతిథ్యం ఇవ్వాలని దేశ వనరులను మనం ఎందుకు దుర్వినియోగం చేయాలి. చొరబాటుదారులు ఏమైనా మన అల్లుళ్లా?' అని ప్రశ్నించారు. బంగ్లా పౌరులు స్వచ్ఛందంగా, శీఘ్రుంగా వెళ్లకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా, అక్రమ వలసదారులను వెనక్కి పంపించేందుకు బెంగాల్ ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేయడంతో బంగ్లాదేశీయులు స్వదేశానికి తిరుగుముఖం పడుతున్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని హాకింపూర్ సరిహద్దు వద్ద మంగళవారం ఉదయం పెద్దఎత్తున వారు గుమిగూడారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ సమయంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. భారత్ నుంచి తమ పౌరులను తిరిగి స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు బంగ్లాదేశ్ ఇప్పటికే చెప్పిందని.. వారిని తిరిగి తీసుకువెళ్లడం అక్కడి ప్రభుత్వ బాధ్యత అని సువేందు పేర్కొన్నారు. చొరబాటుదారులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని జైల్లో పెట్టొద్దని పోలీసులను ఆదేశించినట్లు తెలిపారు. వారికి ఆశ్రయమిచ్చి, తిండి పెట్టడానికి వారేమైనా మన బంధువులా అని ప్రశ్నించారు. బెంగాల్ ప్రభుత్వం 'గుర్తించండి, తొలగించండి, బహిష్కరించండి' అనే నినాదంతో విదేశీయులను దేశం నుంచి పంపేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే అక్రమంగా రాష్ట్రంలోకి చొరబడినట్లు గుర్తించిన వారికి, సరైన పత్రాలు లేని వారికి తాత్కాలికంగా ఆశ్రయం కల్పించడానికి నిర్బంధ కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. మాల్దాలో తొలి నిర్బంధ కేంద్రాన్ని ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు. త్వరలో మరిన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## శుద్ధ యురేనియం అప్పగించాల్సిందే

**ఇరాన్‌తో చర్చలపై తాజాగా ట్రంప్ వెల్లడి**

**వాషింగ్టన్ :** అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్న శాంతి చర్చల్లో అణు కార్యక్రమం కీలకాంశంగా మారింది. శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవాలని అమెరికా కోరుతుండగా, అందుకు ఇరాన్ పూర్తిగా అంగీకరించడం లేదు. తాజాగా ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వద్ద ఉన్న అధికంగా శుద్ధి చేసిన యురేనియంను అమెరికాకు అప్పగించాలని, లేదంటే అంతర్జాతీయ పర్యవేక్షణలో పూర్తిగా ధ్వంసం చేయాలని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశముందని ట్రంప్ హెచ్చరించారు. అధిక శుద్ధి చేసిన యురేనియం ద్వారా అణ్వాయుధాల తయారీ సాధ్యమవుతుందని, అందుకే దీనిపై కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. అమెరికా జాతీయ భద్రతను కాపాడేందుకు అవసరమైతే మరింత కఠిన నిర్ణయాలు తీసుకుంటామని కూడా చెప్పారు . కాగా, తమ వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ అంగీకరించినట్టు వార్తలు వస్తున్నాయి. తాము అణ్వాయుధం కోసం వెంపర్లాడడం లేదని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఇటీవల వ్యాఖ్యానించారు. ఇరాన్ శుద్ధి చేసిన ఆ యురేనియాన్ని అమెరికాకు అప్పగించాలని లేకపోతే నాశనం చేయాలని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ట్రూత్‌లో పోస్ట్ పెట్టారు. శుద్ధి చేసిన యురేనియంను నిర్వీర్యం చేసేందుకు అమెరికాకు అప్పగించాలి. లేకపోతే అటామిక్ ఎనర్జీ కమిషన్ లేక దాని సమానస్థాయి సంస్థ ఇరాన్‌తో సమన్వయం చేసుకొని.. ఒక ఆమోదయోగ్యమైన ప్రదేశంలో దానిని నాశనం చేయాలని ట్రంప్ రాసుకొచ్చారు. తన వద్ద ఉన్న శుద్ధి చేసిన యురేనియంను వదులుకోవడానికి ఇరాన్ సూత్రప్రాయంగా అంగీకరించిందని ఇప్పటికే వార్తలు

వచ్చిన సంగతి తెలిసిందే. ఇదిలాఉంటే.. లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. 70కి పైగా హెజ్‌బొల్లా స్థావరాలను టా÷-గ్గ్÷ట్ చేసింది. 10 కమాండ్ సెంటర్లు సహా ఆయుధ డిపోలను ధ్వంసం చేసినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది.

## మరోమారు పెరోల్‌పై బయటకు డేరాబాబా

**9 ఏళ్లలో 16 సార్లు పెరోల్ పొందిన గుర్మీత్**

**న్యూఢిల్లీ :** అత్యాచార కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ రామ్ రహీమ్ అలియాస్ డేరా బాబా మరోసారి 30 రోజుల పెరోల్‌పై విడుదలయ్యారు. హరియాణాలోని సునారియా జైలు నుంచి మంగళవారం బయటకు వచ్చారు. 2017లో శిక్ష పడిన తర్వాత ఆయనకు 16వసారి పెరోల్ లభించడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తన శిష్యురాళ్లు ఇద్దరిపై అత్యాచారానికి ఒడిగట్టిన నేరానికి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా అధిపతి గుర్మీత్ మరోసారి పెరోల్‌పై విడుదలయ్యారు. 2017లో అతడికి శిక్ష పడిన నాటినుంచి పెరోల్‌పై తాత్కాలికంగా విడుదలవడం ఇది 16వ సారి. శిక్ష అనుభవిస్తున్న గత 9 ఏళ్లలో 400 రోజులకు పైగా అతడు జైలు బయటే గడిపాడు. ప్రస్తుత పెరోల్ కాలంలో డేరా బాబా సిర్సాలోని డేరా సచ్చా సౌదా ప్రధాన కార్యాలయంలోనే ఉంటారని న్యాయవాది జితేందర్ ఖురానా తెలిపారు. 2002లో ఒక జర్నలిస్టు హత్య కేసులో ప్రత్యేక సీబీఐ కోర్టు డేరా బాబాకు యావజ్జీవ కారాగార శిక్ష విధించగా.. ఏడేళ్ల జైలు జీవితం తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. ఆ తర్వాత, తన శిష్యురాళ్లపై లైంగిక వేధింపుల కేసులో 2017లో గుర్మీత్‌కు 20 ఏళ్ల జైలు శిక్ష విధించారు. నాటినుంచి జైల్లోనే ఉంటున్నాడు.

ప్రజా దీవెన
సమ సమాజ సంక్షేమం మా సంకల్పం...

# 'గుడి'లో రాజకీయం వద్దు, 'బడి'లో సమస్యలుండొద్దు

**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్య**





**ప్రజా దీవెన, మునుగోడు:** మును గోడు వేదికగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి మార్క్ పాలిటిక్స్ కొనసాగిస్తూనే ఉన్నాడు. ఒకవైపు ఆధ్యాత్మికత, మరోవైపు విద్యార్థి నుల భవిష్యత్తుకు మాస్టర్ ప్లాన్ చేస్తున్నారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా"భగవంతుడి ముందు అందరూ సమానులే అని వ్యాఖ్యానిస్తున్న ఆయన మునుగో డు నియోజకవర్గ కేంద్రంలోని చారి త్రాత్మక పురాతన శివరామ క్షేత్రా న్ని సందర్శించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజ లు, అభిషేకాలు నిర్వహించిన అ నంతరం స్థానికులతో ముచ్చ టిం చారు. దైవ దర్శనంతోనే మనిషిలో సానుకూల దృక్పథం (గ్రాశీంఉఅజవ౼ాఉబఎవ) అలవడుతుంది. మం చిగా ఆలోచిస్తే అంతా మంచే జరు గుతుంది, ప్రతిదానికీ నెగటివ్‌గా ఆ లోచిస్తే ఇబ్బందులు తప్పవని వ్యా ఖ్యానించారు. "దైవ అనుగ్రహం లే నిదే ఏదీ జరగదు. గుడి మెట్లెక్కిన తర్వాత అందరూ సమానులే. ద యచేసి స్వార్థ ప్రయోజనాల కోసం గుడి వాతావరణాన్ని కలుషితం చే యకండి. ఆలయ వ్యవహారాల్లో రాజకీయాలు పక్కనబెట్టి, నిస్వా ర్థంగా, పారదర్శకంగా నడుచుకో వాలని పిలుపునిచ్చారు.

## కస్తూర్బా స్కూల్‌కు 'కార్పొరేట్' లుక్

24 గంటల్లోనే యాక్షన్ ప్లాన్ చెప్ప డం కాదు చేసి చూపించడం రా జ్ గోపాల్ రెడ్డి శైలి మనందరికీ తెలి సిందే. నిన్న కస్తూర్బా పాఠశాల ప్ర హరీ గోడ శంకుస్థాపనకు వెళ్లిన ఆ యన, అక్కడ విద్యార్థినుల వస తులను చూసి చలించిపోయారు. "మీకు అండగా నేనున్నా" అని ని న్న మాట ఇచ్చారు. కట్ చేస్తే, మంగళవారం ఉదయమే తన వ్య క్తిగత ఇంజనీర్‌తో కలిసి స్కూల్‌లో ప్రత్యక్షమయ్యారు. ఇప్పటికే మర్రి గూడలో రూ. 2 కోట్లతో కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దిన ఆయన, ఇప్పుడు ము ను గోడు కస్తూర్బా స్కూల్‌ను మోడల్ స్కూల్‌గా మార్చడానికి మాస్టర్ ప్లా న్ సిద్ధం చేస్తున్నారు. ఇదిలా ఉండగా తన తల్లి కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకా లు అందిస్తూ ఆత్మవిశ్వాసాన్ని నిం పుతున్న విషయం కూడా విదిత మే.మరోవైపు సొంతనిధులతో మౌ లిక సదుపాయాలనుమెరుగు పరు స్తూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వే స్తున్నారు. కస్తూర్బా స్కూల్ కు సంబంధించి 400 మంది విద్యార్థి నుల అవసరాలకు తగ్గట్టుగా తన వ్యక్తిగత ఇంజనీర్ నారాయణకు ఎమ్మెల్యే స్వ యంగా దిశానిర్దేశం చేశారు. సదరు ప్రణాళికలో భా గం గా తరగతి గదులు వేరుగా, హాస్ట ల్ గదులు వేరుగా ఉ ండేలా సరికొ త్త డిజైన్ చేస్తున్నారు. ఇక వసతుల విషయానికి వచ్చే స రికి సరికొత్త టాయిలెట్లు, బాత్రూం లు, బట్టలు ఉతుక్కునేందుకు ప్ర త్యేక వాష్ ఏరియా. ఆధునిక వం టగది, డైనింగ్ హాల్, వంట సామా గ్రి భద్రపరిచే స్టోర్ రూమ్. ఇలా స మూల మార్పులు సూచించారు. వర్షపు నీరు నిలవకుండా ఉండేలా డ్రైనేజీ వ్య వస్థ, విద్యార్థినుల సం ఖ్యకు సరిపోయేలా పెద్ద సెప్టిక్ ట్యాంక్ నిర్మా ణం చేపట్టనున్నారు. విద్యార్థినుల ప్రతిభను వెలిగించే లా సాంస్కృతి క వేదిక (స్టేజ్), వి శాలమైన ఆట స్థలం ఏర్పాటు చే యనున్నారు. ఈ క్రమంలో త్వర లోనే మునుగోడు కస్తూర్బా పాఠ శాల సరికొత్త రూపంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు సవాల్ విసిరేలా రూపుదిద్దు కోబోతోందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# శాలిగౌరారం మండలంలో ధాన్యం కొనుగోళ్ళపై అసైన్‌మెంట్

**శాలిగౌరారంలో నిలిచిన ధాన్యం కొనుగోళ్లు: ఇక్కట్లలో రైతన్నలు**



**శాలిగౌరారం మండలం:** మండలంలో 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, కొనుగోళ్లు సక్రమంగా జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హమాలీల కొరతతో పాటు లారీల సమస్య కేంద్రాల్లో తీవ్రంగా ఉంది. 1వల్లాల, రామగిరి, గురజాల, రామాంజపురం, ఉప్పలంచ, చిత్తలూరు, ఆకారం తదితర కేంద్రాలలో ఇప్పటికీ 50 శాతం ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. కొనుగోళ్లు నత్తనడకన సాగుతుండటంతో కేంద్రాల వద్ద రోజుల తరబడి నిరీక్షిస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, సిబ్బంది కేంద్రాలను తూతూ మంత్రంగా పర్యవేక్షిస్తున్నారని, హమాలీలు, లారీలు లేకపోవడంతో ధాన్యం తరలింపు ఆగిపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో కల్లాల్లో ధాన్యం తడిసిపోయి నష్టపోతున్నామని వాపోతున్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి హమాలీలు, లారీల సమస్య పరిష్కరించి, ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి

**నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ అప్పీల్**



**ప్రజా దీవెన, నల్లగొండ:** బాల్య వి వాహాలను అరికట్టడంతో పాటు, బాలికల అభివృద్ధి కి సమాజంలో ని ప్రతి ఒక్కరూ ముందుకు రావా లని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ప్రజా పాలన ప్ర గ తి ప్రణాళిక 99 రోజుల కార్యాచ రణలో భాగంగా సోమవారం నుం డి నిర్వహిస్తున్న మహిళా వారోత్స వాన్ని పురస్కరించుకుని మంగళ వారం నల్గొండ పట్టణంలోని రెడ్ క్రాస్ భవనంలో మహిళ శిశు, ది వ్యాంగులు, వయోవృద్ధుల సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివా హల రహిత తెలంగాణ లక్ష్యంతో "బాల్య వివాహ నిషేధ చట్టం-- 20 06"పై విద్యార్థులకు ఉ ద్దేశించి ని ర్వహించిన అవగాహన కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ బాలికల అభివృద్ధికి స మాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్య తగా ముందుకు రావాలి, బాల్య వివాహాలను అరికట్టేందుకు విద్యా ర్థులు చైతన్యవంతంగా వ్యవహ రించాలి, బాల్య వివాహాల వల్ల ఎంతోమంది బాలికల జీవితాలు దె బ్బతింటున్నాయి, కుటుంబాల్లో ఆ వేదన మిగులు తున్నదని అన్నా రు.విద్యార్థులు తమ ప్రాంతాల్లో జ రిగే బాల్య వివాహాలపై పోలీసులు లేదా అధికారులకు సమాచారం అందించాలని, బాలికలు సంఘా లుగా ఏర్పడి తమ సమస్యలను పంచుకోవాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీ లకమన్నారు.ప్రభుత్వం నిర్వహిస్తు న్న వెల్ఫేర్ వీక్ ద్వారా పిల్లలకు అ నేక అవకాశాలు కల్పిస్తున్నదని, ప్ర తి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ పా టించాలని చెప్పారు. విద్యార్థులు సోషల్ మీడియాను అతి మోతా దులో ఉపయోగించకుండా జాగ్రత్త గా ఉ ండాలని, ఏఐ ఫోటో మా ర్ఫిం గ్ వంటి సైబర్ సమస్య లపై అప్రమ త్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి ఒక్కరికీ ఆత్మగౌరవం ఎంతో ముఖ్యమని, సమాజంలో తలెత్తు కుని జీవించేలా వ్యక్తిత్వాన్ని పెం పొందించు కోవాలని విద్యార్థులకు సూచించారు. బాలికల సమస్యల పై ప్రతి నెల సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సంక్షేమ శాఖ అ ధికారులను ఆదేశించారు. చదు వుకో వాలనే ఆసక్తి ఉన్నా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వి ద్యార్థులు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే సహకారం అందిస్తామ ని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రణామం వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వృద్ధులతో మా ట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తె లుసుకున్నారు. వృద్ధులు క్యారం స్ ఆడుతుండగా వారితో ఆప్యా యంగా ముచ్చటించారు. ఎండలు తీవ్రం గా ఉన్న నేపథ్యంలో అన వ సరంగా బయట తిరగవద్దని సూ చించారు. అవగాహన కార్యక్రమా నికి రెడ్ క్రాస్ చైర్మ న్ గోలి అమ రేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓ లావణ్య, సిడ బ్ల్యూసి చైర్మన్ చింత కృష్ణయ్య, సి డబ్ల్యూసి సభ్యులు భాస్కర్ వెంక న్న, డిసిపిఓ గణేష్ హాజరయ్యా రు.




# ఉపాధి హామీ కూలీలకు, రోగులకు మజ్జిగ పంపిణీ



**శాలిగౌరారం:** శాలిగౌరారం గ్రామానికి చెందిన కీర్తిశేషులు బుడిగె యాదగిరి 20వ వర్ధంతి సందర్భంగా శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ జోన్ ఛైర్మెన్ బుడిగె శ్రీనివాస్-నాగమణి దంపతుల ఆర్థిక సహకారంతో ఉపాధి హామీ కూలీలకు, ఆసుపత్రిలోని గర్భిణీ స్త్రీలకు, రోగులకు, వైద్య సిబ్బందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం సర్పంచ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుజలాల్ శేఖర్ బాబు, మండల వైద్యాధికారి డా. శిల్ప, ఎంఈఓ మందుల సైదులు, క్లబ్ కోశాధికారి గుండు పరమేష్, గౌరవ సలహాదారులు రామడుగు వెంకట్రామ శర్మ, సభ్యులు దునక వెంకన్న, మారోజు వెంకటాచారి, కప్పల శ్రీకాంత్, నిమ్మల వీరస్వామి, వడ్లకొండ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి



శాలిగౌరారం: మే 26.ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మహిళా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మిషన్ వాత్సల్య పథకం, బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీకి వచ్చిన గర్భిణీ స్త్రీలకు వైద్య సిబ్బంది రక్త పరీక్షలు నిర్వహించారు. మిషన్ వాత్సల్య ప్రతినిధి రేవతి కిశోర బాలికలకు, మహిళలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలు, పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డా. శిల్ప మాట్లాడుతూ, మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ సందర్బంగా పౌష్టికహార స్థాళ్లను ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మందుల సైదులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి,పిహెచ్ ఎన్ రాములమ్మ,అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# వర్షాలు వచ్చే వాతావరణం కనిపిస్తున్నందున రైతులు ధాన్యాన్ని కాపాడుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ హరి సింగ్**

**ప్రజా దీవెన తుంగతుర్తి :** వర్షాలు వచ్చే వాతావరణ సూచనలు కనిపిస్తున్నందున రైతులు తమ ధాన్యాన్ని కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ హరి సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ ధాన్యం ఎగుమతులు త్వరలో అయ్యేలా చూడాలని ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభమై సమయంలో వర్షాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ధాన్యం త్వరగా ఎగుమతి అయ్యేలా చూడాలని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కప్పి పెట్టుకోవాలని వర్షం బారిన పడకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం లారీల కొరత లేకుండా చూస్తామని అన్నారు. ఆయనతోపాటు తహసిల్దార్ దయానందం రైతులు ఉన్నారు.



# సీఎంకు బీసీ నేతల అల్టిమేటం

## బీసీబడుగు విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దని హెచ్చరిక

**ప్రజా దీవెన, హైదరాబాద్:** జనాభా లో అరవై శాతం ఉన్న బీసీలు, రా ష్ట్ర బడ్జెట్ లో 60 శాతం పన్నులు చెల్లించి ఖజానా నింపితే, ఖజానా మీద కూర్చున్న అగ్రకుల పాలకు లు, బీసీలు చదువుకోడానికి ఫీజు ల రియంబర్స్మెంట్ నిధులు విడు దల చేయాలని ఏండ్ల తరబడి అ డుక్కోవలసిన దుస్థితి ఏర్పడింద ని, ఇదే వైఖరి ప్రభుత్వాలు వివరి స్తే బీసీలు ఏకమై తిరగబడే రోజు లు దగ్గరలోనే ఉన్నాయని అఖిల పక్ష బీసీ నేతలు తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం హైదరా బాదులోని కాచిగూడ లో ఉన్న హోటల్ అభినంద్ గ్రాండ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఫీజు రియంబర్స్మెంట్ పై విధించిన జీవో 7 రద్దు చేయాలని, పాత పద్ధతిలో నే ఫీజుల పథకాన్ని అమలు చే యాలనే ప్రధాన డిమాండ్ తో అ ఖిలపక్ష పార్టీలు, బీసీ సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అ ధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన స మావేశానికి మాజీ గవర్నర్ బండా రు దత్తాత్రేయ, ప్రభుత్వ సలహాదా రులు వి హనుమంతరావు, బిఆర్ ఎస్ శాసనసభ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, టీజేఎస్ నేత జస్వంత్ కుమార్ హాజరయ్యారు. మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయకుండా తెలంగాణ రాష్ట్రంలోని 12 లక్షల పేద విద్యార్థుల జీవితాలతో చెల గాట మాడొద్దన్ని, సీఎం రేవంత్ రెడ్డిని చివరిసారిగా హెచ్చరిస్తున్నా మని, తక్షణమే పాత పద్ధతిలో ఫీ జు రియంబర్స్మెంట్ పథకాన్ని అ మలు చేసి బకాయిలు విడుదల చే యాలని ఆయన డిమాండ్ చేశా రు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఈ ఫీజుల పథకాన్ని అమలు చేయడం లేద ని, ఇది పాత పథకమని దీనిని ఎ త్తివేయడానికి అనేక కుట్రలు ప్రభు త్వం చేస్తుందని అందులో భాగం గానే కళాశాల యజమాన్యాలు కో ర్టుకెళ్లిన ప్రభుత్వం పట్టించుకోకపో వడం మూలంగానే రాష్ట్ర హైకోర్టు లో పేద విద్యార్థుల వ్యతిరేక తీర్పు వచ్చిందని, ప్రభుత్వం కూడా జీవో నెంబర్ 7 తీసుకువచ్చి ఈ స్కీము ను రద్దు చేయాలని కుట్ర చేసింద న్నారు, ప్రభుత్వం ఫీజులు ఇవ్వలే ని పరిస్థితులు ఉందా అని ఆయన ప్రశ్నించారు ప్రభుత్వం ఏమైనా దీ వాల తీస్తుందా అని ఆయన మండిపడ్డారు. తక్షణమే జీవో నెంబర్ 7 రద్దుచేసి, పాత పద్ధతిలో ఫీజుల స్కీమును అమలు చేయాలని ద త్తాత్రేయ కోరారు. కాంగ్రెస్ నేత, ప్రభుత్వ సలహాదా రులు వి హనుమంతరావు మాట్లా డుతూ కాంగ్రెస్ అధిష్టానం తనకు ప్రభుత్వ సమాధాలుగా నియమిం చి అందులో బీసీ సంక్షేమ శాఖను తనకు అప్పజెప్పిందని, సీఎం రే వంత్ రెడ్డి నాకు పదవి ఇచ్చినందు కు నాకు ఒక్కనికి సంతోషం కాద ని, మెత్తం బీసీలు సంతోషపడి తే నే తాను సంతోషపడతానని ఆ యన తెలిపారు. గతంలో 20ా 8లో అప్పటి కాంగ్రెస్ పార్టీ ఫీజులు రియంబర్స్మెంట్ ను ఎంతో గొ ప్ప గా తీసుకువచ్చిందని, దానిని ఇం కా పకడ్బందీగా అమలు చేయాల ని చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందు కు సాగాలని, అలా కాకుండా మ ళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఫీజుల స్కీం ఎగ్గొట్టిందని పేరు తీసుకురావ ద్దని ఆయన తెలిపారు. ఫీజుల రి యంబర్స్మెంట్ పై రోజురోజుకు త నపై బీసీల నుండి ఒత్తిడి పెరుగు తుందని, అతి త్వరలోనే సీఎం రే వంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి పాత పద్ధతిలో పేదల రియంబర్స్మెంట్ స్కీమ్ అ మలు చేయాలని, పెండింగ్ లో ఉ న్న ఫీజుల బకాయిలను విడుదల చేయాలని కోరుతానని విహెచ్ తెలిపారు. బిఆర్ఎస్ శాసన మండలి పక్షనేత సిరికొండ మధుసూదనాచారి మా ట్లాడుతూ ప్రభుత్వాలు ఏవైనా బీ సీల పట్ల మొదటి నుండి సవతి త ల్లి ప్రేమ చూపిస్తున్నాయని, పన్ను లు కట్టడమే బీసీల వంతు అయిం దని, బీసీలకు నిధులు విడుదల చేయాలంటే అగ్రకుల ప్రభుత్వా ల కు మనసు రావడంలేదన్నారు.





ప్రభుత్వాలు మారినప్పుడు ఆస్తు లు పెంచడం, అప్పులు పంచడం సాధారణంగా జరిగేది అని, గత ప్ర భుత్వం ఫీజులు బకాయిలు పెట్టిం దని ఈ ప్రభుత్వం అసలు ఫీజుల రియంబర్స్మెంట్ నే రద్దు చేస్తామని అనాలోచిత నిర్ణయాలు తీసుకుం టుందని ఆయన తెలిపారు. మూ సి సుందరీ కరణ, ఫ్యూచర్ సిటీ పే రుతో లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్న రేవంత్ రెడ్డి, 12 లక్షల మంది పేద విద్యార్థుల ఉన్నత వి ద్య కోసం 7500 కోట్లు ఇవ్వలేదా అంటూ ఆయన ప్రశ్నించారు. బీసీ లు ఇంకా ఎన్ని రోజులు అడుక్కో వాలని, ఫీజుల నిధులు ఇచ్చేవర కు బీసీ సంఘాలు చేస్తున్న పోరా టాన్ని అఖిలపక్షం మద్దతుగా ఉం టుందని ఆయన తెలిపారు. బీసీ విద్యార్థి సంఘం జాతీయ అ ధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ యాదవ్ లు మాట్లాడుతూ పాత పద్ధతిలోనే ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేసిన తర్వాతనే రాష్ట్రం లో అడ్మిషన్ల కౌన్సిలింగ్ చేపట్టాల ని, ఫీజులపై స్పష్టత ఇవ్వకుండా ప్రభుత్వం మొండిగా కౌన్సిలింగ్ ని ర్వహిస్తే వేలాదిమంది విద్యార్థుల తో కౌన్సిలింగ్ను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ సమావే శంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ జేఏసీ కో చైర్మన్ కులకచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ జెఎసి కో చైర్మన్ ఉప్పరి శేఖర్ సగర, టీజే ఎస్ పార్టీ ప్రతినిధి జస్వంత్ కు మార్, బీసీ జేఏసీ నాయకులు చం ద్రశేఖర్ గౌడ్, వేముల రామకృష్ణ, దీటి మల్లయ్య, కౌలే జగన్నాథం, గోద వరుణ్ కుమార్ గౌడ్, నరసిం హ నాయక్, జిల్లెల నరసింహ, తా రాకేశ్వరి, సమతా యాదవ్, సం ధ్యారాణి, స్వర్ణ గౌడ్, కొప్పుల చం దు గౌడ్, గజ్జల సత్యరాజ్ గౌడ్, సుజాత, గౌతమి, ఇంద్రం రజక, గూడూరు భాస్కర్ , నాగరాజుగౌ డ్, మాదేశి రాజేందర్, నరసింహ చారి, బ్రహ్మచారి, మణికంఠ పాల్గొన్నారు.

# దేశంలో అసహజ జనాభా మార్పు

### ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు... హోం మంత్రి అమిత్ షా వెల్లడి



**న్యూఢిల్లీ :** అక్రమ వలసలు, ఇతర కారణాలతో దేశంలో చోటుచేసుకుంటున్న 'అసహ జ జనాభా మార్పు'పై ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్టు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2025 ఆగస్టు 15న స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా చేసిన ప్రకటనకు అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ఈ కమిటీకి రిటైర్డ్ జడ్జి ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని, మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు. కమిటీ మెంబర్‌గా హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ ఉంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న జనాభా మార్పులపై కమిటీ సమగ్ర మూల్యాంకనం చేసి పరిష్కారం సూచిస్తుందని అమిత్‌షా తెలిపారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్యం, జాతీయ భద్రత, సామాజిక సమతుల్యత, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు పెను సవాలుగా మారిందన్నారు. మత, సామాజిక వర్గాల స్థాయిలో జనాభా మార్పుల సరళిని కమిటీ విశ్లేషిస్తుందని చెప్పారు.

# వాహనదారులపై మళ్లీ పిడుగు

### సీఎన్‌జీ ధరలు పెంచిన కేంద్రం.. వరుసగా నాలుగోసారి పెరిగిన ధరలు

**న్యూఢిల్లీ :** కేంద్రం మళ్లీ షాకిచ్చింది. సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచింది. కిలో సీఎన్‌జీపై రూ.2 పెంచింది. పెరిగిన ధరలు మంగళవారం నుంచే అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో ఢిల్లీలో సీఎన్‌జీ ధర రూ.81.09 నుంచి రూ.83.09కి చేరింది. సీఎన్‌జీ ధరలను పెంచడం మే 15వ తేదీ నుంచి ఇది నాలుగోసారి కావడం గమనార్హం. మే 15వ తేదీన మొదట కిలోకు రూ.2 పెంచగా.. అనంతరం రెండుసార్లు ఒక్క రూపాయి చొప్పున కేంద్రం పెంచింది. తాజాగా మరో రూ.2 పెరగడంతో నాలుగోసారి సీఎన్‌జీ ధరలు పెరిగినట్లయ్యింది. గత 11 రోజుల్లో మొత్తం రూ.7 వరకు ధరలు పెరగడంతో వాహనదారులు, ఆటో, క్యాబ్, ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై అదనపు భారం పడనుంది. ఎన్నికల ముందు ఇంధన ధరలు పెంచబోమని పదేపదే ప్రకటించిన కేంద్రం.. ఎన్నికలు ముగిశాక వరుసగా ధరలు పెంచుకుంటూ పోతున్నది. తాజాగా మరోసారి ఇంధన ధరలను పెంచింది. సోమవారం నాడు పెట్రోల్‌పై లీటర్‌కు రూ. 2.61, డీజిల్‌పై లీటర్‌కు రూ. 2.71 చొప్పున ధరలు పెరిగాయి. తాజా పెంపుతో మే 15 నుంచి లీటర్‌కు మొత్తం పెంపు రూ.7.5కు చేరింది. గడచిన 11 రోజుల్లో ఇంధన ధరలు పెరుగడం ఇది నాలుగోసారి. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 99.51 నుంచి రూ. 102.12 చేరుకోగా లీటర్ డీజిల్ ధర రూ. 92.49 నుంచి రూ. 95.20కి పెరిగింది.

# నేడు ఢిల్లీకి తమిళనాడు సీఎం విజయ్

### ప్రధాని మోడీతే భేటీకి అవకాశం

**చెన్నై :** తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ బుధవారం ఢిల్లీ పర్యటన చేయనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్ర మోడీని కలిసే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించారు. బుధవారం ఉదయం సీనియర్ అధికారులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో సహా విజయ్ ఢిల్లీకి చేరుకోనున్నారు. అలాగే ఈ పర్యటనలో కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ, రాహుల్ గాంధీని ఆయన కలవనున్నారు. విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక ఇదే తొలి పర్యటన కావడం గమనార్హం.



# రోడ్డు ప్రమాదం నలుగురు తీవ్ర గాయాలు



**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** నల్గొండ పట్టణంలో మిర్యాలగూడ రోడ్డు లో డైట్ కాలేజ్ దగ్గర లో బైక్ అదుపుతప్పి ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులకు తీవ్రంగా గాయలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో సమాచారం అందుకున్న నల్గొండ 108 సిబ్బంది రాద, వెంకటయ్య లు ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన నలుగురికి ప్రథమ చికిత్స అందిస్తూ నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకే బైక్ మీద నలుగురు వ్యక్తులు ప్రయాణించడమే ప్రమాదానికి కారణం అని తెలుస్తోంది.

# నల్గొండలో ఘనంగా 108 నేషనల్ పైలట్ డే వేడుకలు




నల్లగొండ టౌన్: నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం రోజున 108 నేషనల్ పైలట్ డే దినోత్స వం సందర్భంగా 108 కార్యాల యంలో ఉమ్మడి జిల్లా 108 అంబులెన్స్ సేవల ప్రోగ్రాం మేనేజ ర్ సలీం అద్వర్యం లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసారు ఈ సందర్భంగా మేనేజర్ సలీం గారు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులో ఎంతో చాకచక్యంగా డ్రైవింగ్ చేస్తూ ఎందరో పేద ప్రజలను ఆసుపత్రికి తరలిస్తున్న 108 పైలట్ లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ప్రదీప్ గారు మరియు పైలట్ లు వెంకటయ్య, కోటేష్, మహేష్, చంద్రశేఖర్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖనిజాల తవ్వకం, శుద్ధిపై కీలక ఒప్పందం

### క్వాడ్ విదేశాంగ్ మంత్రులు సమావేశంలో ఎంఓయూ

**న్యూఢిల్లీ :** కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి సరఫరాలను సురక్షితం చేసే ఫ్రేమ్‌వర్క్‌కు సంబంధించిన ఒప్పందంపై భారత్- అమెరికాలు సంతకాలు చేశాయి. మంగళవారం న్యూఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రల సమావేశం జరిగింది. ఈ సమావేశం సందర్భంగా అమెరికా- భారత్‌ల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఇది చాలా సమయోచితమైన ? కీలకమైన విషయం అని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో సమక్షంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఈ ఒప్పందం పటిష్టమైన, వైవిధ్యభరితమైన సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుందని, ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు కీలక ఖనిజాలు, అరుదైన మూలకాల్ని తవ్వి తీయడానికి, వాటి నిర్వహణకు కీలకమని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు. ఎన్నో సవాళ్లు, అదే సమయంలో ఎన్నో అవకాశాలు ఉన్న ఈ ప్రపంచంలో భారత్ ? అమెరికాల మధ్య ఉన్న సహకారం ఎంత సన్నిహితంగా ఉందో చెప్పడానికి ఇది మరో నిదర్శనం అని ఆయన అన్నారు. ఇక మార్కో మాట్లాడుతూ.. రూబియో అమెరికా ? భారతదేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం.. అది ఇరు దేశాల జాతీయ ప్రయోజనాలకు ముఖ్యమైనదని ఆయన అన్నారు. మన ఆవిష్కరణ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన కీలక ఖనిజాలు, సరఫరా గొలుసులకు ఇది దీర్ఘకాలిక విశ్వసనీయతనిస్తుంది. ఈ ఒప్పందంలో ఇరు దేశాలు వ్యూహాత్మక ప్రయోజనాలు ఉన్నాయి. క్రిటికల్ మినరల్స్ ఫోరమ్‌లో ఫిబ్రవరి 4వ తేదీన భారత్ చేరినప్పుడే ఈ ఒప్పందానికి పునాది పడిందది' అని రూబియో తెలిపారు.

# అమెరికాలో కాల్పుల ఘటన

### సూపర్ మార్కెట్‌లో కాల్పుల్లో భారతీయ మహిళ మృతి

**వాషింగ్టన్ :** అమెరికాలో విషాద ఘటన చోటుచేసుకుంది. వర్జీనియా రాష్ట్రంలోని ఒక సూపర్ మార్కెట్‌లో మే 23 శనివారం గుజరాత్‌కు చెందిన భారతీయ మహిళ దారుణ హత్యకు హత్యకు గురయ్యారు. మృతురాలు బిజాపూర్ ప్రాంతంలో మెహసానా జిల్లా జంత్రాల్ గ్రామానికి చెందిన మేఘనా పటేల్‌గా గుర్తించారు. మేఘ్నా పటేల్ దుకాణం లోపల ఉండగా.. ఆ సమయంలోనే ఓ దుండగుడు కస్టమర్ తరహాలో లోపలికి వచ్చి సెకన్ల వ్యవధిలోనే ఆమెపై కాల్పులు జరిపాడు. దుండగుడు ఆమెపై విచక్షణా రహితంగా కాల్పులు జరపడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ ఘటనకు సంబంధించి సీసీటీవీ ఫుటేజ్‌లో దృశ్యాలు కూడా బయటకు వచ్చాయి. ఈ కాల్పులు దోపిడీ ఉద్దేశంతోనే జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# డబ్బుల కోసం డ్రగ్స్ సరఫరా

### పంజాబీ సింగర్ సోహల్ అరెస్ట్

**చండీఘడ్ :** డ్రగ్స్ కేసులో పంజాబీ సింగర్ హర్బీర్ సింగ్ సోహాల్ అరెస్టయ్యాడు. కారులో హెరాయిన్ తరలిస్తుండగా పోలీసులు అతడిని పట్టుకున్నారు. కారు నుంచి 5.1 కేజీల హెరాయిన్, 1.50 లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఖన్నా ఎస్ఎస్‌పీ దర్పన్ అహ్లువాలియా తెలిపిన వివరాల మేరకు ?డ్రగ్స్ సప్లై రాకెట్‌లో హర్బీర్ కొరియర్‌గా వ్యవహరిస్తున్నాడు. హ్యాండ్లర్‌ల ద్వారా ఆస్ట్రేలియా, కెనడా నుంచి వచ్చిన డ్రగ్స్‌ను లోకల్ సప్లయర్స్‌కు చేరవేస్తున్నాడు. మే 7వ తేదీన 22 ఏళ్ల అక్షయ్ కుమార్ అనే వ్యక్తి డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో అరెస్టయ్యాడు. పోలీసులు అతడి ఇంట్లో పెద్ద మొత్తంలో డ్రగ్స్ గుర్తించారు. 301 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతడిని విచారించగా.. లుథియానాలోని షిమ్లపురికి చెందిన విశాల్, సంజీవ్ కుమార్‌ల నుంచి తాను డ్రగ్స్ కొనుగోలు చేశానని చెప్పాడు. పోలీసులు సంజీవ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా హర్బీర్ సోహాల్ పేరు బయటకు వచ్చింది. హర్బీర్‌పై గతంలో కూడా పలు కేసులు ఉన్నాయి. 2022లో అతడు ఎక్స్‌టార్షన్ రాకెట్ కేసులో అరెస్ట్ అయ్యాడు. కొన్ని నెలల పాటు జైలులో ఉన్నాడు. బెయిల్‌పై బయటకు వచ్చాడు. ఇప్పుడు డ్రగ్స్ రాకెట్ కేసులో అరెస్ట్ అయ్యాడు.

# శామీర్‌పేట తహసీల్దార్ ఆఫీస్‌లో 'ఏసీబీ' దాడి

**ప్రజా దీవెన, మేడ్చల్:** అనవాయి తీగా అది ఒక సాధారణ మంగళ వారం శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయం ఎప్పటిలాగే పను లతో బిజీగా ఉంది. కానీ, ఎవరికీ తెలియని ఒక సైలెంట్ ఆపరేషన్ అక్కడ ఆల్రెడీ మొదలైపోయింది. అవినీతి నిరోధక శాఖ (ACB) అధికారులు వేసిన పక్కాస్కెచ్‌తో ఆఫీ స్ మొత్తం ఒక్కసారిగా ఉలిక్కిప డింది. రంగారెడ్డి ఏసీబీ డీఎస్పీ ఆ నంద్ కుమార్ నేతృత్వంలో రం గంలోకి దిగిన ఏసీబీ టీమ్ తహ సీ ల్దార్ కార్యాలయంపై మెరుపు దా డులు నిర్వహించింది. ఏసీబీ అధికారుల దాడులకు సం బంధించి కథ అంతా ఆలియాబాద్ ప్రాంతంలోని 30 ఎకరాల భూమి కన్వర్షన్ చుట్టూ తిరిగింది. ఒక ఎక రానికి లక్ష రూపాయల చొప్పున మొత్తం రూ. 30 లక్షలు ఇస్తేనే ఫైల్ కదులుతుందని సదరు రైతు కన్స ల్టెంట్‌కు 'పెద్దలు' హుకుం జారీ చే శారు. అంత పెద్ద మొత్తం ఒకేసారి కాకుండా అడ్వాన్స్ ముక్కగా రూ. 2 లక్షలు ఇచ్చుకోవాలని ఒప్పందం కుదిరింది. నేరుగా అధికారులు తీ సుకుంటే దొరికిపోతామనే భయ మో ఏమో కానీ రంగంలోకి తహ సీ ల్దార్ డ్రైవర్‌ను దించారు. సరిగ్గా డ్రైవర్ ఆ రూ. 2 లక్షల క్యాష్ అం దుకుంటున్న క్షణంలో ముందే మా టు వేసిన ఏసీబీ అధికారులు 'సిని మాటిక్ స్టైల్'లో ఎంట్రీ ఇచ్చి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో నోట్ల రంగు మారిపోవడమే కాకుం డా డ్రైవర్ ముఖంలో రంగులూ మారిపోయాయి.

# నల్లగొండ నగరం నలుదిక్కులా నవీకరణ లక్ష్యం

### రూ.303 కోట్లతో అభివృద్ధి పనులు
### నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి
### వీధి కుక్కల నివారణపై కార్పొరేటర్ల ఆగ్రహం





**ప్రజా దీవెన, నల్లగొండ టౌన్:** ఎండల తీవ్రత దృష్ట్యా పట్టణంలో ఏర్పడుతున్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని నల్గొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మేయర్ అధ్యక్షతన జరిగిన నగరపాలక సంస్థ సాధారణ సమావేశం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఈ సందర్భంగా పట్టణాభివృద్ధి. తాగునీరు, విద్యుత్ సమస్యలపై కౌన్సిల్లో సుదీర్ఘంగా చర్చించారు. ? వేసవి కాలంలో ప్రజలు ఏసీలు, కూలర్లు ఎక్కువగా వాడుతుండటం వల్ల లో వోల్టేజ్ సమస్య వస్తోందని మేయర్ పేర్కొన్నారు. దీనిని అధిగమించేందుకు త్వరలోనే మూడు కొత్త సబ్ స్టేషన్లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. అవసరమైన ప్రాంతాల్లో కొత్త విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల (నియంత్రికలు) ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణ ప్రజలకు ప్రతిరో జు కృష్ణజలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మేయర్ తెలిపారు. తాగునీటి వ్యవస్థను మరింత చేసేందుకు. ఇంటికీ బలోపేతం ప్రతి నిరంతరా యంగా నీరు సరఫరా చేసేందుకు రూ.100 ప్రత్యేక సిద్ధం వెల్లడించా రు. నల్గొండ నగరాన్ని రాష్ట్రంలో నే అగ్రగామిగా నిలిపేందుకు రూ.303 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మేయర్ వివరించారు. వీటితో పాటు అర్బన్ చాలెంజ్ ఫండ్ ( యు సి ఎఫ్) స్కీం కింద రూ.283 కోట్లతో నల్గొండను సుందరీకరించి, అద్భుతమైన టూరిజం హబ్గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎండ తీవ్రత వల్ల సీసీ రోడ్ల నిర్మాణం కాస్త ఆలస్యమవుతోందని, త్వరలోనే పనుల్లో వేగం పెంచుతామన్నారు. నగరం లో తరచూ కరెంటు కోత లు, అంతరాయాలు కలగడం వల్ల తాగునీటి సరఫరాకు తీవ్ర ఆటంకం కలుగుతోందని పలువురు కార్పొరేటర్లు విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కల నివారణకు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నా, వాటిని నియంత్రించడంలో అధికారులు విఫలమవుతున్నారు. అని 33వ డివిజన్ కార్పొరేటర్ రేగట్టే అండాలు లింగస్వామి సభ దృష్టికి తెచ్చారు. దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. మురుగు కాల్వల పూడికతీత.. వర్షాలు రాకముందే మురుగు కాల్వల్లోని సిల్ట్ (పూడిక) తొలగించాలని, సీసీ రోడ్లు, కాల్వల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన మేయర్.. తక్షణమే పూడికతీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర, ఈఈ రాములు, ఏసీపీ కృష్ణవేణిలతో పాటు కార్పొరేటర్లు దొడ్డి రమేష్, మారగోని భవానీగణేష్, దీప్లానాయక్, పెరిక యాదయ్య పేర్ల సుహేశ్వరి అశోక్, కుందురు ప్రవీణ్ కుమార్ రెడ్డి, గోపగాని స్వాతి రాజశేఖర్, ఇబ్రహీం, మారగోని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నల్ల గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం జరుగుతుండగా అనూహ్యంగా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. నగర సమస్యలు, అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులు తీవ్రంగా చర్చిస్తున్న సమయంలో ఒక్కసారిగా కరెంటు పోవడంతో హాల్ అంతా చీకటిగా మారింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఉక్కపోతకు గురైన కార్పొరేటర్లు, అధికారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మైకులు పనిచేయకపోవడంతో కొన్ని నిమిషాల పాటు చర్చలకు బ్రేక్ పడింది. కొందరు సభ్యులు తమ సెల్ఫోన్ టార్చ్ లైట్ల వెలుతురులోనే కూర్చోవాల్సి వచ్చింది. నగర మున్సిపల్ ప్రధాన కార్యాలయంలోనే ఇలాంటి సాంకేతిక లోపాలు తలెత్తడం పై సభ్యులు కాస్త అసహనం వ్యక్తం చేశారు. ఆ తర్వాత సిబ్బంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగి, సమావేశం యథావిధిగా కొనసాగింది.

## పది రోజుల్లో కల్లాలలో దాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తిచేయాలి

**హమాలీలకు ప్రభుత్వ కూలీకి అ దనంగా రూ.10,20,000 చెల్లిస్తాం**

**గోదాశీల నిర్మాణాలకు అంచ నా లు రూపొందించాలని ఆదేశం**

**దాన్యం కొనుగోలు ప్రక్రియ పై న ల్గొండ, యాదాద్రి జిల్లాల అదికారు ల సమీక్షా సమావేశంలో కోమటిరె డ్డి రాజ్ గోపాల్ రెడ్డి**





**ప్రజా దీవెన, మునుగోడు:** మును గోడు నియోజకవర్గ వ్యాప్తంగా వే సంగి పంట దాన్యం కొనుగోళ్ల ప్రక్రి య ఎలా కొనసాగుతోంది, ప్రస్తు తం ఏఏ మండలాలలో ఎంత దా న్యం కొనుగోలు చేశాం, కల్లాలలో ఎంత దాన్యం ఉంది, దిగుబడికి తగిన నిలువ సామర్థ్యం ఆయా మండలాలలో ఉందా లేదా నిలువ సామర్థ్యం లేని మండలాలకకు చెం దిన దాన్యం ఎటు తరలిస్తున్నారు, హమాలీల కొరత, లారీల కొరత ఎంత మేరకు ఉంది కొనుగోల్లు వే గవంతం చేయడానికి క్షేత్ర స్థాయి లో ఎదుర్కొంటున్న సమస్యలకు తాత్కాలిక పరిష్కార మార్గాలు శా శ్వత పరిష్కారాల మార్గాలు ఏ మున్నాయనే ఇత్యాది అంశాలకు సంబందించి మంగళవారం మును గోడులోని అదికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నల్గొం డ, యాదాద్రి జిల్లాల అదికారుల తో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. నల్గొండ జిల్లా పరిదిలోని మునుగోడు, చండూరు, ఘట్టుప్ప ల్ , నాంపల్లి, మర్రిగూడ మండలా లలో గత సంవత్సరంలో మొత్తం 2,85,560 క్వింటాళ్ల సేకరణ జర గగా ఈ సంవత్సరం 4,20,430 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది, ఇప్ప టికే 3,52,300 క్వింటాళ్ల దాన్యం కొనుగోళ్లు జరగగా ఇంకా కల్లాలలో 68130 క్వింటాళ్ల దాన్యం ఉన్నది, యాదాద్రి జిల్లాలోని చౌటుప్పల్, నారాయణ్ పూర్ మండలాలలో గత సంవత్సరం కంటే ఈసారి రెం డింతలు ఎక్కువ దిగుబడి వ చ్చింది... ఇప్పటివరకు 2,36,215 క్వింటాళ్లు సేకరించగా ఇంకా సేక రించాల్సి ఉంది.. అనుకున్న దాని కంటే ఎక్కువ రెట్లు దాన్యం దిగు బడి పెరగడానికి తోడు హమాలీ లు, లారీల కొరతతో పాటు ఈ ప్రాంతంలోని కొన్ని మిల్లులు బ్లాక్ లిస్టులో ఉండడం, నిలువ సామ ర్థ్యం ఉన్న గోదాములు లేకపోవ డంతో కొనుగోళ్లలో జాప్యం జరు తుందని అదికారులు ఎమ్మెల్యే ద్రుష్టికి తీసుకొచ్చారు.

హమాలీలలకు ప్రభుత్వం చెల్లించే కూలీకి అదనంగా ఇంకొంత తాను చెల్లిస్తానని అదికారులకు హామీ ఇ చ్చిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హమాలీలకు చెల్లించే 10,20,000 రూపాయలు తాను సొంతంగా చె ల్లిస్తానని అదికారులకు హామీ ఇ చ్చారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి మండలంలో గోదాముల ను పెం చేలా చర్యలు తీసుకోవాలన్నారు.. మునుగోడులో 2 లక్షలు, నాంపల్లి లో 1 లక్ష, నారాయణ్ పూర్ లో 2 లక్షలు, చౌటుప్పల్ లో 4 లక్షల క్వింటాళ్ల చొప్పున 9 లక్షల క్వింటా ళ్ల దాన్యం నిలువ చేసే గోదాముల నిర్మాణాలకు అంచనాలు రూపొం దించాలని అదికారులకు ఆదేశిం చారు. అదేవిదంగా ఇక్కడ పండిన దాన్యాన్ని ఇక్కడి గోదాముల్లోనే నిలువచేసుకునే విదంగా చూడాల న్నారు...భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు కులుగకుండా మండ లం యూనిట్ గా తీసుకుని పంట లు దిగుబడిని అంచనా వేసి ముం దస్తుగా చర్యలు తీసుకునే విదంగా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షా స మావేశంలో నల్గొండ అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ, శ్రీనివాస్, డీఆ ర్డీఓ నల్గొండ శేఖర్ రెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి, యాదాద్రి డీసీఓ, నల్గొం డ ఇన్ చార్జి డీసీఓ, సివిల్ సప్లై అదికారులు , అన్ని మండలాల ఎమ్మార్వోలు, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అదికారులు, ఆ యా మండలాల ముఖ్య నాయ కులు పాల్గొన్నారు.

## ఎంజియు అకాడమిక్ అంశాల ఆ మోదం



**ప్రజా దీవెన, నల్లగొండ:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, నల్గొండ– ఎం జి యు ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన అకాడమిక్ సినేట్ సమావే శంలో కీలక విద్యా మరియు ఆర్థిక అంశాలను సమీక్షించి ఆమోదిం చారు. సమావేశంలో ముఖ్యంగా అంశాలపై చర్చ జరిగింది. కొత్తగా నియమితులైన డీన్, రిజిస్ట్రార్ నియామకాలు, పదోన్నతులు మరియు అనుబంధ విద్యా విభాగాల బలోపేతానికి సంబంధించిన తీర్మానాలు. విశ్వవిద్యాలయంలో నూతన పీజీ మరియు రీసెర్చ్ ప్రోగ్రాములు ప్రారంభించడానికి సంబంధించిన విద్యా ప్రతిపాదనలు. విద్యార్థుల అకడమిక్ ప్రయోజనాలను దృష్టి లో ఉంచుకుని సిలబస్ పునర్వి మర్శ, కొత్త కోర్సుల ఆమోదం మరి యు ఇవాల్యుయేషన్ విధానాల్లో అవసరమైన సవరణలు. 2024 --25 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన వార్షిక లెక్కలు (2024-- 25) సమర్పణ మరియు ఆమోదిం చారు. 2025--26 సంవత్సరానికి డ్రాఫ్ట్ బడ్జెట్ మరియు 2025--26 రివైజ్డ్ బడ్జెట్ను సెనేట్ ముందు సమర్పించి ఆమోదం పొందడం.

ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సెనేట్ సభ్యుల నిర్మాణాత్మక సూచనలను అభినం దిస్తూ, విశ్వవిద్యాలయం విద్యా ప్రమాణాలు, పరిశోధన నాణ్యత మరియు విద్యార్థి సంక్షేమాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి ఈ నిర్ణయాలు దోహదపడతా య ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపకులపతి ఆచార్య గంగాధర్, ఆచార్య కట్టా నరసింహారెడ్డి, ఆచార్య భాగ్య నారాయణ, ఆచార్య నరేందర్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య శ్రీదేవి, ఆచార్య రేఖ ఆచార్య ఆకుల రవి, ఆచార్య అల్వాల రవి, ఆచార్య అన్నపూర్ణ , డా జీ ఉపేందర్ రెడ్డి , డా హరీష్ కుమార్ తదితర అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్లు సెనేట్ సభ్యులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణ లక్ష్యంగా కార్డెన్ అండ్ సెర్చ్

**నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**





**ప్రజా దీవెన నల్లగొండ:** నల్లగొండ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు నల్లగొండ పట్టణాన్ని అష్ట దిగ్బందం చేసి నిరంతరం రద్దీ గల ప్రాంతాలు సతీష్ నగర్ తో పాటు ఇతర పలు ప్రాంతాల్లో 10 బృందలుగా ఏర్పాటు చేసి తెల్లవారుజామున విస్తృత స్థాయిలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడిం ది. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అనుమానితుల గుర్తింపు, అక్రమ కార్యకలాపాల అరికట్టడం లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ ఆపరేషన్ నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ఏడు మంది సీఐలు,18 మంది ఎస్.ఐలతో నార్కోటిక్ డాగ్ తో కలిపి సుమారు 200 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, పట్టణంలోని పలు కాలనీలు, అనుమానిత ప్రాంతా లు, లాడ్జీలు, అద్దె గదులు, రైల్వే స్టేషన్,బస్టాండ్, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో సుమారు 360 ఇండ్లలో తనిఖీలు నిర్వహించగా, 46 మంది అనుమానితులను గుర్తించి వారి వివరాలు సేకరించి పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు చెందిన 18 మంది వ్యక్తులను గుర్తించారు. వీరిలో ఉత్తరప్రదేశ్కు చెందిన 10 మంది, బీహార్కు చెందిన 4 మంది, తమిళనాడు కు చెందిన 1 వ్యక్తి, అస్సాం కు చెందిన 1 వ్యక్తి, హర్యానాకు చెందిన 2 మంది ఉన్నారు. తనిఖీలలో భాగంగా ఇద్దరు రౌడీషీటర్లు, 5 మంది ట్రబుల్ మాంగర్స్ను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. అలాగే ఆరుగురికి గంజా టెస్ట్ లు నిర్వహించగా వీరిలో ఇద్దరిని గంజా సేవించినట్లు గుర్తించడం జరిగింది. అలాగే అక్రమంగా నిల్వ ఉంచిన 16 గుట్కా బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు, రిజిస్ట్రేషన్ సక్రమంగా లేని 54 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు (త్రిచక్ర వాహనాలు) వీటిలో అదిక శబ్దం కలిగిన 02 వాహనాలను స్వాధీనం చేసుకొని సంబంధిత కేసులు నమోదు చేస్తున్నారు. అదనంగా 4 సెల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా పోలీసు శాఖ వెల్లడించింది.

## రెండు వారాల్లో నాలుగు సార్లు పెట్రోల్ ధర పెంచడం దుర్మార్గం

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధ నుంజయ నాయుడు**



**ప్రజా దీవెన, సూర్యాపేట:** ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు విడతల వారీగా పెరుగుతాయన్న సిపిఐ ముందస్తు హెచ్చరికలు నిజమయ్యాయని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు మంగళవారం రోజు ఆయన సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. మెహంగాయి మానవ్( నిత్య కృషీవలుడు ) మళ్లీ తన ప్రతాపం చూపించాడని, పెట్రోల్ ధరలు పెరగబోవని పెట్రోలు కొరతలు దేశంలో లేవని సరిపడా నిల్వలు ఉన్నాయని ఇదే పెద్ద మనిషి పలు బహిరంగ సభల్లో ప్రకటించిన విషయాన్ని బిజెపి కార్యకర్తలు ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలని, ఎన్నికల సందర్భంలో పనికి మాలిన వాగ్దానాలు చేయడం,మిగతా సమయాల్లో ప్రజల జీవితాలని ఏ విధంగా నాశనం చేయాలో ఆలోచిస్తూ ఉంటాడని రైతులను వ్యవసాయ కార్మికులను పట్టణ కార్మికులను పారిశ్రామిక కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న ఎన్డీఏ పాలకుల పని విధానాన్ని వారు చేస్తున్న ద్రోహాన్ని ప్రజలు గుర్తించాలని గొర్రె కసాయి వాడిని నమ్మినట్టు కేవలం హిందుత్వం కోసమే ఆ పార్టీని బలపరుస్తూ వస్తే భవిష్యత్తులో భారతదేశం ప్రమాదం అంచున నిలబడక తప్పదని, పెట్రోల్ ధరలు లీటర్ పక్కింటికి 25 రూపాయలు పెంచాలని చమురు కంపెనీల డిమాండ్ కు తలొగ్గి రోజు విడిచి రోజు ధరలు పెంచుతున్నారని పెట్రోలు డీజీలు గ్యాస్ ధరలు పెంచితే ఆ ప్రభావంతో మొత్తం మధ్యతరగతి మరియు కింది స్థాయి ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతాయని ఒకపక్క ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారని మరోపక్క లేబర్ కోడ్ తెచ్చి కార్మికుల హక్కులను హరించి వేశారని మరోపక్క రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా చేశారని వరి ధాన్యానికి క్వింటాకు కేవలం 72 రూపాయలు మద్దతు పెంచడం హాస్యాస్పదంగా ఉన్నదని ఆయన ఎద్దేవా చేశారు పాలకులు చేస్తున్న ఈ ప్రజా ద్రోహాన్ని గమనించి చైతన్యవంతులై తగు రీతిలో బుద్ధి చెప్పాలని విజ్ఞప్తిచేశారు.



## పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్ బై..?

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ప్రయాణం విచిత్రంగా ముగిసింది. తిరుగులేని ఆధిపత్యంతో ఆరంభంలో వరుసగా 7 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి సరికొత్త చరిత్రను లిఖించిన పంజాబ్.. ఆ తర్వాత వరుసగా 6 మ్యాచ్‌ల్లో ఓడి ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పట్టింది.ఆఖరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై అద్వితీయమైన విజయాన్ని అందుకున్నా.. ప్లేఆఫ్స్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. పంజాబ్ ఆశలను ముంబై ఇండియన్స్ చిదిమేసింది. రాజస్థాన్ రాయల్స్ చేతిలో ముంబై ఓడిపోవడంతో పంజాబ్ ఇంటిబాట పట్టింది.అయితే ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో పంజాబ్ కింగ్స్‌కు శ్రేయస్ అయ్యర్ గుడ్‌బై చెబుతాడనే ప్రచారం జోరు అందుకుంది. ఈ సీజన్‌ను ఉద్దేశించి అయ్యర్ చేసిన ట్వీట్ ఈ ప్రచారానికి బలం చేకూర్చుతుంది. ఈ సీజన్‌లో అయ్యర్ అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. కానీ ఆశించిన ఫలితాన్నిఅందించలేకపోయాడు. మూడు రోజుల తర్వాత పంజాబ్ నిష్క్రమణపై శ్రేయస్ అయ్యర్ స్పందించాడు.'ప్రతీ పరుగు.. ప్రతీ క్షణం.. ప్రతీ పోరాట.. ఈ అధ్యాయం కృతజ్ఞతతో ముగిసింది. ఆకలి, కసితో తదుపరి అధ్యాయం మొదలవుతుంది.' శ్రేయస్ అయ్యర్ ట్వీట్ చేశాడు. అధ్యాయం ముగిసిందని పేర్కొనడంతో పంజాబ్‌కు వీడ్కోలు పలుకుతున్నాడా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అయితే అలాంటిది ఏం లేదని, తదుపరి సీజన్‌కు రెట్టించిన ఉత్సాహం, ఆత్మవిశ్వాసంతో తిరిగి వస్తామని అయ్యర్ చెప్పకనే చెప్పాడని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా ఈ సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడిన అయ్యర్ 498 పరుగులు చేశాడు. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో అజేయ శతకంతో చెలరేగాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ రూ.26.75 కోట్ల భారీ ధరకు శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. అందుకు తగ్గట్లుగానే అయ్యర్ సత్తా చాటాడు. దశాబ్దకాలం తర్వాత పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు. ఫైనల్లో ఆర్‌సీబీ చేతిలో ఓడి తృటిలో టైటిల్ చేజార్చుకున్నాడు. పంజాబ్ కింగ్స్‌ను వెనక్కి నెట్టి ప్లే ఆఫ్స్ చేరిన రాజస్థాన్ రాయల్స్.. మంగళవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎలిమినేటర్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు క్వాలిఫయర్-2కు అర్హత సాధించనుంది.

# రెండోసారి ఫైనల్లోకి ఆర్సీబీ



### 92 రన్స్ తేడాతో గుజరాత్‌పై ఘన విజయం

### చెలరేగిన కెప్టెన్ పాటిదార్, బౌలర్లు

ధర్మశాల: ఐపీఎల్‌లో వరుసగా రెండోసారి కప్పు నెగ్గేందుకు ఆర్సీబీ అడుగు దూరంలో నిలిచింది.మంగళవారం జరిగిన క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో 92 రన్స్ తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తు చేసి టైటిల్ ఫైట్‌కు దూసుకెళ్లింది. ఈహై స్కోరింగ్ పోరులో తొలుత ఆర్సీబీ 20 ఓవర్లలో 254/5 స్కోరు చేసింది. పాటిదార్‌కు తోడు విరాట్ కోహ్లీ (25 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 43), కృనాల్ పాండ్యా (28 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 43) రాణించారు. అనంతరం జీటీ 19.3 ఓవర్లలో 162 రన్స్‌కే కుప్పకూలి చిత్తుగా ఓడిపోయింది. రాహుల్ తెవాటియా (68),జోస్ బట్లర్ (29) టాప్ స్కోరర్లు. జాకబ్ డఫీ మూడు, రసిఖ్ దార్, భువీ, కృనాల్ రెండేసి వికెట్లతోదెబ్బకొట్టారు. పాటిదార్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ అవార్డు లభించింది. ఈ మ్యాచ్‌లో ఓడిన గుజరాత్ ఫైనల్ చేరేందుకు మరో చాన్స్ ఉంది. బుధవారం సన్‌రైజర్స్-రాజస్థాన్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్‌లో నెగ్గే జట్టుతో శుక్రవారం జరిగే క్వాలిఫయర్-2లో తలపడనుంది.

#### గుజరాత్ ఢమాల్..

బ్యాటర్లు విజృంభించిన పిచ్‌పై బౌలర్లూ సత్తా చాటడంతో ఆర్సీబీ విజయం తేలికైంది. భారీ ఛేదనలో గుజరాత్ ఆరంభంలోనే తడబడింది. ఫామ్‌లో ఉన్న టాప్-3 బ్యాటర్లను పవర్ ప్లేలోనే కోల్పోయిన జీటీ ఏ దశలోనూ ప్రత్యర్థికి పోటీ ఇవ్వలేకపోయింది. జాకబ్ డఫీ వేసిన మూడో ఓవర్లో ఓపెనర్ సుదర్శన్ (14)ను దురదృష్టం వెంటాడించింది. మూడో బంతిని పాయింట్ దిశగా ఆడిన తర్వాత అతని చేతుల్లోంచి బ్యాట్ జారిపోయి వికెట్ల మీద పడటంతో హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. కొత్త బాల్‌తో అద్భుతంగా బౌలింగ్ చేసిన భువనేశ్వర్.. కెప్టెన్ గిల్ (2)ను క్లీన్ బౌల్డ్ చేయడంతో జీటీ 27/2తో ఇబ్బందుల్లో పడింది.

తన బౌలింగ్‌లో వరుసగా 4,6,4 కొట్టిన బట్లర్‌ను తర్వాలి బాల్‌కే లెగ్ కట్టర్‌తో ఔట్ చేసిన హేజిల్‌వుడ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. ఆరో ఓవర్లో నిశాంత్ సింధు (5)ను అద్భుతమైన రిటర్న్ క్యాచ్‌తో ఔట్ చేసిన రసిఖ్ దార్ వెంటనే కోహ్లీ క్యాచ్‌తో జేసన్ హోల్డర్ (0)నూ పెవిలియన్ చేర్చడంతో జీటీ 51/5తో పీకల్లోతు కష్టాల్లో పడింది. సుందర్ (8), రషీద్ ఖాన్ (8) ను డఫీ ఔట్ చేయగా.. రబాడ (9) కూడా నిరాశపరచడంతో గుజరాత్ వందలోపే ఆలౌటయ్యే లా కనిపించింది. కానీ, ఓ ఏండ్‌లో సిరాజ్ (5)ను నిలబెట్టి పోరాడిన ఇంపాక్ట్ ప్లేయర్ రాహుల్ తెవాటియా అర్ధ శతకం పూర్తి చేసుకోవడంతో పాటు స్కోరు 150 దాటించి ఓటమి అంతరాన్ని తగ్గించాడు.

#### పాటిదార్ ఫటాఫట్

కెప్టెన్ రజత్ పాటిదార్ ముందుండి నడిపించడంతో ఆర్సీబీ భారీ స్కోరు చేసింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆ టీమ్ ఆరంభం నుంచే పవర్ హిట్టింగ్‌తో అదరగొట్టింది. సిరాజ్ తొలి ఓవర్లోనే మూడు ఫోర్లు కొట్టిన ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్ (19).. రబాడ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి వెంటనే ఔటయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన దేవదత్ పడిక్కల్ (30) తోడుగా కింగ్ కోహ్లీ జట్టుకు బలమైన పునాది వేశాడు. సిరాజ్ బౌలింగ్‌లో స్టైలిష్ లాఫ్టెడ్ షాట్‌తో కోహ్లీ ఫోర్ల ఖాతా తెరవగా.. రబాడ వేసిన నాలుగో ఓవర్లో పడిక్కల్ హ్యాట్రిక్ ఫోర్లు బాది స్కోరు 50 దాటించాడు. రబాడ బౌలింగ్‌లో కోహ్లీ 4,4,6 కొట్టడంతో పవర్‌ప్లేలోనే 76 రన్స్ వచ్చాయి. ఫీల్డింగ్ మారిన తర్వాత టైటాన్స్ బౌలింగ్ మెరుగైంది. పేసర్ హోల్డర్, స్పిన్నర్ రషీద్ వరుసగా నాలుగు ఓవర్లు కట్టడి చేశారు. ఈ క్రమంలో రెండు బంతుల తేడాతో కోహ్లీ, పడిక్కల్‌ను ఔట్ చేసిన హోల్డర్ ఆర్సీబీ స్పీడుకు బ్రేకులు వేశాడు. దాంతో సగం ఓవర్లకు 99/3తో నిలిచిన ఆ జట్టు 200 చేసినా మంచి స్కోరే అనిపించింది. కానీ, సెకండాఫ్‌లో రజత్ పాటిదార్ షో మొదలైంది. కృనాల్ పాండ్యా తోడుగా అతను భారీ షాట్లతో విజృంభించాడు. హోల్డర్ బౌలింగ్‌లోనే సిక్స్‌తో స్కోరు వంద దాటించాడు. ప్రసిధ్ వేసిన 14వ ఓవర్లో రజత్ ఇచ్చిన రెండు క్యాచ్‌లను వదిలేయడం గుజరాత్ పాలిట శాపంగా మారింది. ఈ చాన్స్‌ను సద్వినియోగం చేసుకున్న ఆర్సీబీ కెప్టెన్ మరింత రెచ్చిపోయాడు. కుల్వంత్ వేసిన 15వ ఓవర్లో కృనాల్ రెండు ఫోర్లు కొడితే.. పాటిదార్ 4,6,4 దంచడంతో 28 రన్స్ లభించాయి. అదే జోష్‌లో రషీద్ బౌలింగ్‌లో కృనాల్ ఓ సిక్స్, పాటిదార్ రెండు సిక్సర్లు రాబట్టారు. తర్వాతి ఓవర్లో కృనాల్‌ను హోల్డర్ ఔట్ చేసి 95 పరుగుల భాగస్వామ్యాన్ని ముగించినా రజత్ అస్సలు తగ్గలేదు. వరుసగా రెండు సిక్సర్లతో 21 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. టిమ్ డేవిడ్ (4) నిరాశ పరిచినా.. చివర్లో జితేశ్ (15 నాటౌట్) తోడుగా రజత్ మరింత జోరు పెంచాడు. సిరాజ్ వేసిన 19వ ఓవర్లో 6, 4.. ప్రసిధ్ వేసిన ఆఖరి ఓవర్లో మరో రెండు భారీ సిక్సర్లు కొట్టి స్కోరు 250 దాటించాడు. అతని ధాటికి ఆఖరి ఆరు ఓవర్లలోనే ఆర్సీబీ ఏకంగా 114 పరుగులు పిండుకోవడం గమనార్హం.

## అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఊహించని పరిణామం!



భారత క్రికెట్ జట్టు యువ పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జరిగిన ఒక ఊహించని పరిణామం ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైదానంలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అభిమానులను అలరించే ఈ స్పీడ్‌స్టర్, తాజాగా తన ఖాతా నుంచి ఏకంగా 200కు పైగా పోస్టులను తొలగించి అందరికీ పెద్ద షాక్ ఇచ్చాడు. క్రికెట్ ప్రపంచంలో అర్ష్‌దీప్ సింగ్ ఆటతీరుతో పాటు ఆయన చేసే వినోదాత్మక వీడియోలకు, రీల్స్‌కు విపరీతమైన ఆదరణ ఉంది. తీరిక సమయం దొరికినప్పుడల్లా తోటి ఆటగాళ్లతో కలిసి సరదాగా వీడియోలు చేస్తూ అభిమానులతో పంచుకోవడం ఆయనకు అలవాటు. అయితే, తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ పేజీని పూర్తిగా ప్రక్షాళన చేశాడు. ప్రస్తుతం ఆయన ఖాతాలో కేవలం 44 పోస్టులు మాత్రమే మిగిలాయి. అందులోనూ ఎక్కువ భాగం వివిధ వ్యాపార ప్రకటనలకు సంబంధించినవే కావడం గమనార్హం. గత ఏడాది డిసెంబర్ నెలలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో కలిసి అర్ష్‌దీప్ చేసిన ఒక ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. దాదాపు 15 మిలియన్లకు పైగా వీక్షణలు (వ్యూస్) సాధించిన ఆ అరుదైన వీడియోను సైతం అర్ష్‌దీప్ ఇప్పుడు తొలగించాడు. దీంతో ఆరాధ్య ఆటగాడికి అసలు ఏమైంది? ఎందుకిలా పాత జ్ఞాపకాలన్నింటినీ చెరిపేస్తున్నాడంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక బలమైన కారణాలే ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గత కొన్ని రోజులుగా అర్ష్‌దీప్ సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా అది కాస్తా వివాదాలకు దారితీస్తోంది. కొద్దిరోజుల క్రితం ఆయన విమాన ప్రయాణంలో ఉన్నప్పుడు తీసిన ఒక వీడియో తీవ్ర దుమారం రేపింది. ఆ వీడియోలో తోటి ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ ఈ-సిగరెట్ (వేపింగ్) కాలుస్తూ కెమెరాకు దొరికిపోయాడు. ఈ సంఘటన క్రీడా వర్గాల్లో తీవ్ర విమర్శలకు దారితీయడంతో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్రంగా స్పందించింది. లీగ్ మ్యాచ్‌లు ముగిసేవరకు సోషల్ మీడియాలో ఎలాంటి వీడియోలు చేయకూడదంటూ అర్ష్‌దీప్‌ను గట్టిగా హెచ్చరించినట్లు సమాచారం. ఇదిలా ఉండగానే, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు అర్ష్‌దీప్ పంచుకున్న మరో వీడియో వివాదాన్ని మరింత పెద్దది చేసింది. తోటి ఆటగాడు తిలక్ వర్మ చర్మ రంగును ఉద్దేశిస్తూ 'ఓయ్.. అంధేరా' (చీకటి) అంటూ అర్ష్‌దీప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. జాతివివక్ష పూరిత వ్యాఖ్యల కిందకు ఇవి వస్తాయంటూ నెటిజన్లు అర్ష్‌దీప్‌పై మండిపడ్డారు.ఈ వరుస వివాదాల నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లపై కఠినమైన నిబంధనలు విధించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇకపై ఆటగాళ్లు తమ వ్యక్తిగత ఖాతాల నుంచి జట్టుకు సంబంధించిన ఎలాంటి వీడియోలను పోస్ట్ చేయకూడదని, ఏవైనా ఉంటే ఫ్రాంఛైజీ అధికారిక ఖాతాల ద్వారానే విడుదల చేయాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ మానసిక ఒత్తిడి వల్లే అర్ష్‌దీప్ తన పాత పోస్టులన్నింటినీ డిలీట్ చేసి ఉంటాడని నెటిజన్లు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ జట్టు ఆరంభంలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ తర్వాత వరుస ఓటములతో ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే.

## రియాన్ పరాగ్, వైభవ్ సూర్యవంశీ మధ్య కోల్డ్ వార్..?



ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ ఉత్కంఠ రేపుతున్న వేళ రాజస్థాన్ రాయల్స్ క్యాంప్‌లో తీవ్ర కలకలం రేగింది. మైదానంలో పరుగుల వరద పారిస్తున్న సంచలన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ, జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ మధ్య విభేదాలు భగ్గుమన్నట్లు సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్‌గా మారింది. ముంబై విమానాశ్రయంలో ఇద్దరు ఆటగాళ్ల మధ్య జరిగిన ఈ ఆసక్తికర ఘటనే ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్ తర్వాత ఈ ఏడాది ప్లేఆఫ్స్ చేరిన నాలుగో జట్టుగా రాజస్థాన్ రాయల్స్ నిలిచింది. బుధవారం న్యూ చండీగఢ్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరగబోయే ఎలిమినేటర్ మ్యాచ్ కోసం జట్టు ముంబై నుంచి చండీగఢ్‌కు విమానంలో ప్రయాణమైంది. లీగ్ దశ చివరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను ఓడించిన ఉత్సాహంలో ఉన్న రాయల్స్ ఆటగాళు విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు ఈ వివాదం చోటుచేసుకుంది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆటగాళ్ల ఫోటోలను తీసేందుకు మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు ఎగబడ్డారు. ఈ క్రమంలో ఒక ఫోటోగ్రాఫర్ కెప్టెన్ రియాన్ పరాగ్, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీలను కలిసి ఒక ఫోటో ఇవ్వాల్సిందిగా కోరాడు. దీనికి పరాగ్ తనదైన శైలిలో స్పందిస్తూ, "మేమేమీ సినిమా స్టార్లం కాదు" అంటూ ఫోటో ఇవ్వడానికి నిరాకరించాడు. పరాగ్ చేసిన ఈ వ్యాఖ్య పక్కనే ఉన్న 15 ఏళ్ల వైభవ్‌కు నచ్చలేదు. దాంతో ఆయన తన కెప్టెన్‌ను ఎంతో సీరియస్‌గా, కోపంగా చూస్తూ ఉండిపోయాడు. ఈ చూపుల యుద్ధానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కావడంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తోందనే ప్రచారం ఊపందుకుంది.ఈ సీజన్లో రాజస్థాన్ రాయల్స్ జట్టును వైభవ్ సూర్యవంశీ ఒంటిచేత్తో ముందుకు నడిపిస్తున్నాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే జస్‌ప్రీత్ బుమ్రా, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, సునీల్ నరైన్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను నెట్ బౌలర్లకంటే హీనంగా బాదేస్తున్నాడు. తన కెరీర్లో రెండో ఐపీఎల్ సీజన్ ఆడుతున్న ఈ ఎడంచేతి వాటం బ్యాటర్.. 232.27 స్ట్రైక్ రేట్‌తో దాదాపు 600 పరుగులు సాధించాడు. యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్ రాణిస్తున్నప్పటికీ, వైభవ్ ఆడే ఇన్నింగ్స్ జట్టు విజయాల్లో కీలక తేడాను చూపిస్తున్నాయి. నిజానికి వైభవ్ సూర్యవంశీ ఇంతలా రాణించడం వెనుక రియాన్ పరాగ్ ప్రోత్సాహం ఎంతో ఉంది. సంజూ శామ్సన్ ఈ సీజన్లో చెన్నై జట్టుకు మారడంతో, రాజస్థాన్ సారథ్య బాధ్యతలను పరాగ్ అందుకున్నాడు. పరాగ్ నాయకత్వంలోనే వైభవ్ గత సీజన్లో అరంగేట్రం చేశాడు. కుమార్ సంగక్కర నేతృత్వంలోని మేనేజ్‌మెంట్ కూడా పరాగ్ కెప్టెన్సీని ఎంతగానో సమర్థించింది. మైదానంలో వైభవ్‌కు స్వేచ్ఛగా ఆడే అవకాశం కల్పించింది కూడా పరాగే. కానీ, ఇప్పుడు వీరిద్దరి మధ్య విమానాశ్రయంలో జరిగిన ఈ సంఘటన అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. వైభవ్ చాలా స్పష్టంగా, మనసులో ఏదీ దాచుకోకుండా మాట్లాడే మనస్తత్వం కలవాడు కావడం వల్ల కూడా ఈ చిన్న వివాదం పెద్దదిగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఫిల్ సాల్ట్ కమ్‌బ్యాక్ పై సస్పెన్స్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మంగళవారం జరగబోయే క్వాలిఫైయర్ 1 మ్యాచ్ లో గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది. గాయం కారణంగా లీగ్ దశలో చాలా మ్యాచ్‌లకు దూరమైన ఇంగ్లండ్ ఎక్స్‌ప్లోజివ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ అవైలబిలిటీపై ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ స్పందించాడు. వేలి గాయానికి లండన్ లో ట్రీట్‌మెంట్ చేయించుకుని ఇండియాకు తిరిగొచ్చిన సాల్ట్ ప్రస్తుతం ఫిట్‌గా ఉన్నాడని, ప్రాక్టీస్ సెషన్స్ లో పాల్గొంటున్నారని చెప్పాడు. అయితే తుది జట్టును ఇంకా ఖరారు చేయలేదని, మ్యాచ్ టైమ్‌లోనే నిర్ణయం తీసుకుంటామని పాటిదార్ స్పష్టం చేశాడు. లీగ్ లో సాల్ట్ ప్లేస్ లో వచ్చిన జేకబ్ బెథెల్ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. ఆఖరి లీగ్ మ్యాచ్ లో ఓపెనర్‌గా వచ్చిన వెంకటేష్ అయ్యర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ పై క్విక్ ఫైర్ ఇన్నింగ్స్ ఆడి ఆకట్టుకున్నాడు. ప్రీ-మ్యాచ్ ప్రెస్ మీట్ లో రజత్ పాటిదార్ మాట్లాడుతూ, ఐపీఎల్ లో ప్రతి మ్యాచ్ లోనూ 200 ప్లస్ స్కోర్లు నమోదు అవుతుండటంతో బౌలర్లు మనుగడ సాగించడం చాలా కష్టంగా మారుతోందని అంగీకరించాడు. ఇప్పుడున్న రోజుల్లో 220 నుండి 250 పరుగుల స్కోర్లు కూడా సురక్షితం కాకపోవడం ఫాస్ట్ బౌలర్లకు పెద్ద ఆందోళనకరమైన విషయమని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం పిచ్‌లు అన్నీ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో పాటు బౌండరీలు చిన్నగా ఉండటం, మంచు ప్రభావం చూపడం బౌలర్లకు పెద్ద సవాల్‌గా మారాయని చెప్పాడు. బౌలర్లు చిన్న తప్పు చేసినా బ్యాటర్లు సిక్సర్లుగా మారుస్తున్నారని, అయితే అందుబాటులో ఉన్న కండిషన్స్ లో బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వడానికే తాము ట్రై చేస్తామని పేర్కొన్నాడు. పిచ్ ఎలా ఉండాలనేది తమ చేతుల్లో లేదన్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను బెంగళూరు నుండి అహ్మదాబాద్‌కు మార్చడంపై రేగిన వివాదం గురించి అడిగిన ప్రశ్నకు పాటిదార్ చాలా వ్యూహాత్మకంగా సమాధానమిచ్చాడు. ఈ షిఫ్టింగ్ అనేది తన కంట్రోల్ లో లేని విషయమని , అహ్మదాబాద్ స్టేడియం ఒక చారిత్రాత్మక ప్రదేశమని, ఫైనల్ ఎక్కడ జరిగినా తమ పూర్తి ఫోకస్ కేవలం మ్యాచ్ గెలిచి ఫైనల్ కు చేరడంపైనే ఉంటుందని స్పష్టం చేశాడు. మితిమీరిన టికెట్ రిక్వెస్ట్‌లు, లోకల్ పొలిటికల్ కాంప్లికేషన్స్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ సమస్యల కారణంగానే బీసీసీఐ టైటిల్ పోరును అహ్మదాబాద్‌కు మారుస్తూ నిర్ణయం తీసుకుంది. లీగ్ దశలో ఆర్‌సీబీ, గుజరాత్ టైటాన్స్ రెండు జట్లు సమానమైన పాయింట్లతో టేబుల్ లో టాప్-2లో నిలిచాయి. ఫైనల్‌కు నేరుగా అర్హత సాధించడం కోసం జరగబోయే ఈ పోరులో రెండు సమ ఉజ్జీ టీమ్స్ తలపడబోతున్నాయని పాటిదార్ అభివర్ణించాడు. ఈ సీజన్ లో ఇరు జట్లు అద్భుతమైన పర్ఫార్మెన్స్ చూపించాయని చెప్పాడు. మంగళవారం జరిగే మ్యాచ్ రోజున ఏ టీమ్ అయితే తమ ప్లాన్స్ ను గ్రౌండ్ లో పక్కాగా ఇంప్లిమెంట్ చేస్తుందో, అలాగే మ్యాచ్ ప్రెజర్‌ను తట్టుకుని ప్రశాంతంగా ఒత్తిడిని అధిగమిస్తుందో ఆ జట్టునే విజయం వరిస్తుందని రజత్ పాటిదార్ ధీమా వ్యక్తం చేశాడు.



# చెన్నై లవ్‌స్టోరీ నుంచి నిను వదలనే.. సెకండ్ సింగిల్ విడుదల

నిమిషమైనా నిను వదలనే.. అంటూ తన మ్యూజిక్‌తో మ్యాజిక్ క్రియేట్ చేశారు మణిశర్మ. కిరణ్ అబ్బవరం ప్రధానపాత్రలో రవి నంబూరి దర్శకత్వంలో రానున్న చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ'. తాజాగా ఈసినిమా నుంచి సెకండ్ సింగిల్‌ను టీమ్ విడుదల చేసింది. 'నను నేను వదిలినా.. నిను వదలనే..' అంటూ సాగే లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. జావెద్ అలీ తన గాత్రంతో మరోస్థాయికి తీసుకెళ్లారు. యూత్‌కు కనెక్ట్ అయ్యేలా ఉన్న ఈ పాటను తీర్చిదిద్దారు. తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్న యువ నటి శ్రీ గౌరి ప్రియ. వరుసగా విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన 'వదలనే' పాట లాంచ్ ఈవెంట్‌లో శ్రీ గౌరి ప్రియ చేసిన వ్యాఖ్యలు అందరినీ భావోద్వేగానికి గురి చేశాయి. ఈ పాటలోని లిరిక్స్‌ను ఎవరికి అంకితం చేస్తారని ప్రశ్నించగా, శ్రీ గౌరి ప్రియ సమాధానం ఇస్తూ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైంది. నిజంగా చెప్పాలంటే మా అమ్మ నన్ను వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు, నాకు తెలుసు. ఈ పాటలోని లైన్స్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను' అని చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు నిశ్శబ్దంగా మారిపోయారు. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా వైరల్ అవుతోంది. మూడేళ్ల క్రితం శ్రీ గౌరి ప్రియ తల్లి వసుంధర క్యాన్సర్ కారణంగా మరణించారు. తల్లితో తనకు చాలా ఆత్మీయ అనుబంధం ఉండేదని గౌరి ప్రియ పలు సందర్భాల్లో వెల్లడించింది. ఆమెను కేవలం తల్లిగానే కాకుండా ఒక మంచి స్నేహితురాలిగా భావించేదని చెప్పింది. తల్లి మరణంతో కొంతకాలం తీవ్ర మానసిక వేదనకు గురైన ఆమె, ఆ తర్వాత మళ్లీ తన కెరీర్‌పై దృష్టి పెట్టింది. హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత దర్శకుడు మణిశర్మ స్వరాలు అందిస్తున్నారు.

# విశ్వంభర విడుదల తేదీపై అస్పష్టత

## మెగా ఫ్యాన్స్‌లో గందరగోళం




మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు. మెగాస్టార్ అభిమానులను ఎక్కువగా కలవరపెడుతున్న విషయం మాత్రం 'విశ్వంభర' మూవీ గురించే. ఎందుకంటే ఈ ప్రాజెక్ట్ చాలా కాలం క్రితమే ప్రారంభమై, షూటింగ్ కూడా పూర్తయిన దశకు చేరుకున్నప్పటికీ.. ఇప్పటివరకు విడుదల తేదీపై స్పష్టత రాకపోవడం అభిమానుల్లో అనుమానాలు పెంచుతోంది. దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న 'విశ్వంభర' మెగాస్టార్ కెరీర్‌లో అత్యంత భారీ ఫాంటసీ చిత్రాల్లో ఒకటిగా రూపొందుతోంది. విజువల్ ఎఫెక్ట్స్, గ్రాండియర్ సెట్స్, భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తయిందని వార్తలు వచ్చినప్పటికీ, సినిమా రిలీజ్ విషయంలో మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన లేకపోవడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. మొదట ఈ సినిమాను సమ్మర్ రిలీజ్‌గా తీసుకురానున్నట్లు ప్రచారం జరిగింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఆ ప్లాన్ అమలు అయ్యే అవకాశాలు కనిపించడం లేదు. సినిమా నుంచి పెద్దగా అప్‌డేట్లు కూడా లేకపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'విశ్వంభర' ఆలస్యానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని టాక్ వినిపిస్తోంది. ఫాంటసీ జానర్ కావడంతో సినిమాకు భారీ స్థాయిలో అవసరం పడుతోంది. ముఖ్యంగా ఫాంటసీ జానర్‌లో వస్తున్న 'విశ్వంభర' పై మొదటి నుంచే ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కానీ వరుసగా కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతుండటం, 'విశ్వంభర'పై మాత్రం నిశ్శబ్దం కొనసాగడం ఫ్యాన్స్‌లో కొంత అసంతృప్తి పెంచుతోంది.




# బుచ్చిబాబు కోసం పెద్దిలో నటించా: దివ్యేందు

'పెద్ది' డైరెక్టర్ బుచ్చిబాబుపై ప్రశంసలు కురిపించారు బాలీవుడ్ నటుడు దివ్యేందు శర్మ. ఆయన కోసమైనా 'పెద్ది' చేయాలని అనుకున్నట్లు చెప్పారు. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కించిన చిత్రం 'పెద్ది'. ఇందులో దివ్యేందు శర్మ కీలక పాత్రలో నటించారు. జూన్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ప్రచారంలో భాగంగా దివ్యేందు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఈ సినిమా అంగీకరించడానికి కారణం వెల్లడించారు. తాను ఉత్తరాఖండ్‌లో షూటింగ్‌లో ఉన్నప్పుడు ఈ చిత్ర బృందం నుంచి ఫోన్ వచ్చింది. వీలున్నప్పుడు వస్తాను అని చెప్పా. తర్వాత 'మిమ్మల్ని కలవాలి' అని బుచ్చిబాబు చాలా మెసేజ్‌లు పెట్టారు. దీంతో నేను ఆ షూట్ మధ్యలోనే ఆపేసి ఎంతోసేపు ప్రయాణించి చాలా కష్టపడి అక్కడినుంచి ఇక్కడికి వచ్చాను. బుచ్చిబాబును చూసి ఆశ్చర్యపోయాను. ఎంతో ప్రేమతో వ్యవహరించారు. కళకు ఎంత గౌరవం ఇస్తారో చూశాను. నా పాత్రను వివరించేటప్పుడే నిర్ణయించుకున్నా. ఈ సినిమా ఎలా ఉన్నా బుచ్చిబాబు కోసం చేయాలి అని. వెంటనే ఓకే చేశా. ఆయన నన్ను అంత ప్రభావితం చేశారు' అని దివ్యేందు తెలిపారు. ఇక పెద్ది కథ గురించి మాట్లాడుతూ..'స్టోరీ చూసి షాక్ అయ్యాను. ఎంత గొప్పగా రాశారో అనుకున్నా. ఎన్నో ట్విస్ట్‌లు, గొప్ప గొప్ప పాత్రలు ఉన్నాయి. గుర్తింపు కోసం ఎంత యుద్ధమైనా చేయొచ్చని ఈ సినిమా చూశాక అర్థం అవుతుంది. 'పెద్ది' తన గుర్తింపు కోసం ఎంతో పోరాడతాడు. ఆ అంశం నాకు చాలా నచ్చిందని చెప్పారు.

# 'పెద్ది' ప్రమోషన్స్... 'దేశీ ప్రిన్సెస్'లా మెరిసిపోయిన జాన్వీ!



బాలీవుడ్ యువ నటి జాన్వీ కపూర్ తన ఫ్యాషన్ సెన్స్‌తో మరోసారి అందరినీ ఆశ్చర్యపరిచారు. బెంగళూరులో తన తాజా చిత్రం 'పెద్ది' ప్రమోషన్లలో భాగంగా ఆమె ధరించిన ఒక ప్రత్యేకమైన డ్రెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. సాంప్రదాయ బెనారసీ వస్త్రానికి ఆధునిక హంగులు జోడించి రూపొందించిన గౌనులో జాన్వీ అచ్చం 'దేశీ ప్రిన్సెస్' (భారతీయ యువరాణి)లా మెరిసిపోయారు. సాధారణంగా బెనారసీ అంటే చీరనే గుర్తుకువస్తుంది. కానీ, జాన్వీ దానికి భిన్నంగా స్ట్రాప్‌లెస్ గౌనును ఎంచుకున్నారు. కార్సెట్ తరహా బాడీస్‌తో, ఫిట్‌గా ఉండే ఈ గౌను ఆమె అందాన్ని మరింత పెంచింది. లేత గులాబీ, మింట్, ఐవరీ వంటి పాస్టెల్ రంగుల కలయిక, బంగారు వర్ణంతో నేసిన పూల డిజైన్లు ఈ డ్రెస్‌కు ప్రత్యేక ఆకర్షణను తెచ్చిపెట్టాయి. దీనికి జతగా చేతులపై కప్పుకున్న షీర్ పాస్టెల్ దుపట్టా రాజసమైన లుక్‌ను ఇచ్చింది. ఈ డ్రెస్‌కు తగ్గట్టుగా ఆక్సీడైజ్డ్ సిల్వర్ జుంకాలు, స్టేట్‌మెంట్ ఇయర్ కఫ్ వంటి మినిమల్ యాక్సెసరీస్ ధరించారు. నుదుట పాపిడితో వేసిన స్లీక్ బన్, గ్లోయీ మేకప్‌తో తన లుక్‌ను పూర్తిచేశారు. ఇటీవలే పర్పుల్ లెహంగాతో వైరల్ అయిన జాన్వీ, ఇప్పుడు ఈ బెనారసీ గౌనుతో సంప్రదాయ వస్త్రకళకు, ఆధునిక ఫ్యాషన్‌కు మధ్య అద్భుతమైన బ్యాలెన్స్ ఎలా సాధించవచ్చో నిరూపించారు.

Printed, Published and Owned by : GUNDAGONI LINGAIAH and Printed at MANASA PRINTERS, H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001 . and Published at Manasa Publication H.No. 7-848/3,Srinagar Colony,Panagal Road,Nalgonda-508001. Editor: GUNDAGONI LINGAIAH RNI.No. TELTEL/2013/58044. Cell : 9848457689. gundagoni@gmail.com CEO: KANDHULA VENKATARAMANA